Reg. No. 1118. 315732 దినపత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol 30. Andhra Patrika Madras, Tuesday, 8-6-43 No. 57

దండయాత్ర సంరంభము

ఆఫ్రికాతీరమంతటా వదిలక్షల సేన సిద్ధం

జర్మనీ విమానాలను మధ్యధరాప్రాంతాలకు ఉరికిస్తున్నది

లండను, జూన్ 7:—

ఉత్తరాఫ్రికా తీరమున ట్యూనీషియా లో గల అన్నిరేవులలోను ఆక్రమించి యోజిలో రేవులోను మిత్రసైనికులను జేరవేయు బోట్ల సమీపాయము కిద్ధముగానున్నట్లు జర్మనీ ముఖ్యపట్టణమగు బర్లినునుండి స్వీడిషు సమాచారము తెలిసెను. ఈ బోట్లపై సైనికులు పోయి యూరోపు మధ్యధరా కోస్తాలో దిగవచ్చును.

జర్మను విమానముల జాగ్రత్త

త్వరలో అట్లు జరుగునను కొనుట కింకొక ముఖ్యమగు ఆధారముకూడ ఉన్నది. జర్మనులు యూరోపు మధ్యభాగ కోస్తాకు ఇతరరంగములనుండి విమానములను కొల్లలుగా తెప్పించుచున్నారు. మిత్రసేన లిక్కడ అడుగుపెట్టునని వారికి గట్టి నమ్మకము కలుగుటవల్లనే ఇట్లు చేయుచున్నారనుట నిశ్చయము.

10 లక్షల మిత్రసేన

8 వేలమైళ్ల కోస్తా పొడుగుగల ఉత్తరాఫ్రికాకోస్తాలో పడమర మొరాకోనుండి తూర్పున సిరియావరకు మిత్రసేనలు విమానములు యుద్ధనావలు ఎక్కడచూచిన అక్కడ కొల్లలుగా కనుపించుచున్నవి.

మొట్టమొదట ఇటలీని జయించుట బ్రహ్మాండమగు ఈ సైన్యముయొక్క ప్రథమోద్దేశ్యమైనట్లున్నది. ఇటలీ పడిపోయి జర్మనీ నిస్సహాయమగును. అమెరికను నౌకాసైన్యము, బ్రిటిషు ప్రధానసైన్యము అష్టమ బ్రిటిషుసైన్యము, బ్రిటిషువారితో మిమ్మదవ పడ్డ సైన్యములు ఉత్తరాఫ్రికాలో నేయున్నవి. ఈ సైన్యములేవిధముగా వర్గీకరింపబడినవి, ఒక్కొక్క వర్గము ఒక్కొక్క పనికి నియమింపబడునా, అన్నిటికి ఒక్కటే పని ఒప్పచెప్పబడునా అను ప్రశ్నకు పరిపూర్ణ సమాధానములు లభించుటలేదు.

వేలకొలది అమెరికను సైనికులు కొన్ని వారములక్రింద మధ్యప్రాచ్యమునకు అనగా ఉత్తరాఫ్రికా తూర్పుభాగమున ఈజిప్టు లిబియా ప్రాంతమునకు వచ్చిరి.

డొడికనీసు దీవులకు ముప్పు?

ఇచ్చట మధ్యధరాసముద్ర తూర్పు భాగమున పైప్రెసు దీవిలోనున్న అమెరికను సేన ఇటాలియను వళమంబున్న డొడికనీసులపై విజృంభించుటకు సిద్ధముగా నున్నది.

మొన్న ఇటలీలో స్సీజియా రేవులో కొప్ప ఇటాలియను యుద్ధనావలను బ్రిటిషు విమానములు నాశనము చేయుటను బట్టి, ఇటలీమీదకు వచ్చు మిత్రసేనను మధ్యదారిలో అడ్డుపెట్టుటకు ఇటాలియను నౌకాదళము సమర్థముగా లేదనుట స్పష్టము.

త్వరగా మిత్రమండలివారికి లొంగిపోయి అనుకూలమగు సంధి పరతులను వారి దగ్గర నుండి సంపాదించుటయే ఇటలీకి పరమాశ్రయము.

ఆకబిలిప్రాంతంపై విమానదాడి

లండను, జూన్ 7:—

విమానశాఖ ప్రకటన "ఇవాళ బ్రిటనీలోని రైల్వే ఇంజనులపై దాడిసలుపబడి శత్రువుకు నష్టంకలిగించబడెను. శాలసు విమానాలు మనకి కనిపించుటం లేదు. అయితే ఒకవిమాన చోదకుడు మాత్రం క్షేమముగా ఉన్నాడు.

శత్రునష్టాలు

బ్రిటిషు విమానదాడులవల్ల మే మాసంలో జర్మనీ, ఫ్రాన్సు, నెదర్లాండ్సులో 150 ఇంజనులు చెడగొట్టబడెను. చాలా గూడ్సుబళ్లు, సిగ్నల్ బాక్సులు తికోలిల్, బోలోగ్నా, ఆర్లీన్స్‌లపై రైల్వే లక్ష్యాలపైనా, ఫ్రాన్సు తీరప్రదేశములలో లక్ష్యాలపైనా గూడా బాంబులు వేయబడెను.

దండయాత్రకు అవకాశాలు

జర్మను వార్తాసంఘ సైనికవిలేఖరి ఇట్లా వ్రాస్తున్నాడు. విశాలమైన దండయాత్రకు బ్రిటిషువాళ్లు, అమెరికావాళ్లు కలసి పని చేస్తున్నారు. రష్యావాళ్లు వేసవిలో పెద్ద దాడికి ప్రయత్నించవచ్చు. వీరు మన్గరూ కలసి వ్యవహరించవచ్చు. ఇందుకు జర్మనీ ఇటలీలు కలసి తమ సర్వస్వాన్ని వినియోగించును. జర్మనీపై దాడి ఉధృతమైతే యుద్ధపరిక్రమ స్థానరాలు గూడా మార్చబడును.

ఇటలీ సమీపమున సార్డీనియా సిసిలీ పాంటిలేరియాలపైన జరుగుచున్న భీకరమగు మిత్ర విమానదాడులు, మిత్రసేనల దండయాత్రకు నాందీ ప్రస్తావనయని ప్రముఖులనుకొనుచున్నట్లు టర్కీ రేడియో తెలియజేసెను.

పాంటిలేరియాకు ఘోరనష్టం

ఇటలీకి సమీపమున నున్న దీవులలో నిన్న అధికముగా నష్టపడినది పాంటిలేరియా. ఇక్కడ పగటిపూటనే దాడులు జరిగినట్లు, మిత్రమండలి ప్రకటనలో కలదు. శత్రు విమానములు కూల్చబడెను. ఒకట్టు మిత్రవిమానములు బాంబులు వేయగానే ఇంకొకట్టు తయారగుచు ఎడతెరపిలేకుండ బాంబులవర్షము కురిపించెను.

బ్రిటిషు యుద్ధనావల ముట్టడి

బాంబుల బాధపడలేక ఈ దీవిని ఇటాలియనులు ఖాళీచేసి పోదలచినను అందుకు వీలుగాకుండ బ్రిటిషు యుద్ధనావలు దీనిముట్టు కాపుకాయుచున్నవి. తెగించి బయటకువచ్చు ఒక చిన్న శత్రునౌకను ఒక యుద్ధనౌక ముంచివేసెను.

నిన్న మిత్రసైనికులు వేసిన బాంబుల వల్ల ఏర్పడిన ప్రేలుడుకొంతులు కొంత దూరమున ఈయుద్ధ నావలలో నున్నవారికి స్పష్టముగా కనబడుచుండెను.

విమానదాడులవల్ల సర్వనాశనమైన ఈ దీవి ఆఖరుదశలో నున్నదని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు. నిన్న అంతు లేకుండ వచ్చు విమానతండమును యెరింగించుటకు 25 జర్మను విమానములు క్రింద విమానాశ్రయములనుండి లేచెను. కొంత కొలది నిమిషములలోనే బాటిలో ఆకసమునందు లోకమునలినవి.

సిసిలీ

సిసిలీలో మెస్సీనాలో రైల్వే ప్రదేశము మీదను రేవులమీదను బాంబులు పడినవి.

ఇటలీ

ఇటలీలో రెగ్గియో డి కలాబ్రియా, సాలెర్నోయనాన్నలమీదను నిన్న యెగిరిన 50 మిత్ర విమానములను 30 శత్రువిమానములను నష్టమయ్యెను. సాలెర్నోయనన్నీలో ఫ్రెంచి బోట్లకు ఆఖరు మజిలీయగు స్థలము పోల్చుటకు వీలులేకుండ చెడిపోయినది.

"జలాంతర్గాముల ఉపద్రవం ఇంకా తొలగలేదు"

ఎల్మర్ డేవిస్ యుద్ధసమీక్ష

"ఈ నెలలో మనం, జర్మనులు నిర్మించుకున్న దానికంటె ఎక్కువ జలాంతర్గాములనే ముంచియుండవచ్చు. కాని వారిది వరకే కొల్లలుగా జలాంతర్గాముల నిర్మించుకొనియున్నారు. 19.8 కంటె ఇపుడు వారికి చాలా జలాంతర్గాము లున్నాయి"

అమెరికాప్రభుత్వ యుద్ధప్రచారశాఖా డైరెక్టరను ఎల్మరుడేవిస్ గారు అమెరికన రేడియోలో గత వారపు యుద్ధ వ్యవహారములను పరిశీలించుచు పై విధముగ చెప్పిరి. వారింకను ఇట్లు నుడివిరి:—

చైనా యుద్ధం

ఈ వారం చైనాలో యుద్ధం తీవ్రంగా జరిగెను. యాంగ్సీనదిమీదుగా జపానుసేనలు ముందుకు చొచ్చుకొని వచ్చినవి. చాలా పెద్ద జపానుసేన యీ విధంగా ముందుకు వచ్చింది. కాని తిరిగి వెనుకకు కొట్టివేయబడెను. ఈ పోరాటంలో జపానుసేన చాలా నష్టపడింది. జపానుసేన చుంకింగు నగరం మీదకు దండెత్తుటకు తగినంత బలమైనది కాదు. కాని ఆ ప్రాంతంలో చైనాసేనల బలము ఎంతవరకున్నదో పరీక్షచెయ్యడానికి జపానుసేన ప్రయత్నిస్తోంది. చైనాలో చైనాసేనలకు సహాయంచేస్తూ అక్కడ కొంత అమెరికను విమానసేన ఉంది. ఆ విమానదళము అధికంగాలేదు. కాని, అది అధికంకాగలదు.

అట్టూదీవి యుద్ధం

అట్టూదీవిలో చిక్కుపడియున్న జపాను సేనను రక్షించుటకు పోరాయుద్ధంగా జపాను వారు కొత్తసేనను అటకు పంపలేదు. అచట రెండు మూడువేల జపాను సైనికులున్నారు. వారుచలి గాలి, మరియు అమితంగా ఉంది. జపానుసైనికులు చాలా ధైర్యంగానే యుద్ధంచేస్తారు. కాని అట్టూదీవి తెల్లవారు అమెరికనులే ఆక్రమించారు. దెబ్బలు తిన్నవారు మరణించినవారు అమెరికను సైనికులలో 1500 మంది ఉంటారు.

అట్టూదీవిలోని జపానుసైన్యంకంటె అమెరికనుసేన అత్యధికంగా చేరినందున జపానుసేన ఓడిపోయినవని జపాను వారు తమ రేడియోలో సమాధానం చెప్పుకుంటున్నారు.

క్రిందటి సంవత్సరం మిడ్వేదీవులవద్దజర్గిన యుద్ధంలో జపానువారి సంఘములమే ఎక్కువగా నుండెను. అప్పుడు కూడా మనమే గెల్చితిమి. అంతకుముందు బకామా సంక్రిందట కోరలుసముద్ర యుద్ధంలో కూడా జపాను బలాన్ని నిరోధించగల్గితిమి. మిడ్వేయుద్ధంలో మనకు నిమగ్నులమై యుండినకొలదుందు జపానువారు అట్టూదీవినికిస్కాదీవిని ఆక్రమించిరి. కొంచెసేనను అట్టూదీవిని జపానువారు ఆక్రమిస్తే, అమెరికావారి దృష్టి పైరృతి పసిఫిక్కురంగమునుంచి ఉత్తర పసిఫిక్కురంగంకు మరలునని జపానువారు భ్రమపడ్డారు కాని మిడ్వేదీవులవద్ద జపానువారిని ఎదిరించి ఓడించినమే మనకుఎక్కువ ముఖ్యమైనపని. అక్కడ జపానును మనము కొట్టియుండనియెడల అమెరికాఖండ పశ్చిమ కోస్తామీదకు జపానువారు దండెత్తియుండెడివారు.

జలాంతర్గాములతో పోరాటం

జలాంతర్గాముల ప్రమాదం మనకు తొలగిపోలేదని అమెరికా నౌకాశాఖా కార్యదర్శి నాక్సుగారు అన్నారు. అమెరికాపై జపానువారు యుద్ధం ప్రకటించిన నాటినుండియూ లెక్కలు పరిశీలించియాస్తే గత మే మాసంలో శత్రుజలాంతర్గాములవల్ల మునుచుడిన మన వర్తకనావల సంఖ్య చాలా కనిష్ఠప్రమాణంలో ఉంది. మే మాసంలోనే మన యుద్ధనావలు శత్రుజలాంతర్గాములను అత్యధికంగా ముంచివేసెను. లండను అధికార్లలెక్కలను బట్టి మేనెలలో 18 మొదలు 20 వరకు శత్రుజలాంతర్గాములు ముంచబడెను. అదిన్నిగాక, జర్మనీలోని కీలు రేవు మీదను మరికొన్ని ఇతర రేవులమీదను మిత్రవిమానాలు బాంబులను వేయుటవల్ల ఆ రేవులలో జర్మను జలాంతర్గాముల నిర్మాణం సాగటంలేదు... గత మాసాలలోకంటె జలాంతర్గాముల నిర్మాణం చాలా తగ్గింది.

ఈ మేమాసంలో జర్మనులు ఎన్ని జలాంతర్గాములనిర్మించారో అంతకంటె ఎక్కువ జలాంతర్గాములనే మనం యీ మేమాసంలో ముంచివేసియుండవచ్చు. కాని, 1918 లో కంటె జర్మనుల కిపుడు చాలజలాంతర్గాములున్నవి. వారిదివరకే కొల్లలుగా నిర్మించుకొనియున్నారు. ఇప్పుడు జర్మను జలాంతర్గాములను నడిపించే జర్మను నావికులు చాలా అసమర్థులుగా ఉంటున్నారు.

ఆర్జెంటైనులో విప్లవము

దక్షిణ అమెరికాలోని ఆర్జెంటైను ప్రజాస్వామ్యరాజ్యంలోని సైనిక పక్షమువారికి అక్షరాజ్యాలవారి బలంక్షీణించిపోవుచున్నదనే అభిప్రాయం, అంతకంతకు ఎక్కువైంది. ఇంతవరకున్ను ఆర్జెంటైను ప్రభుత్వం యీ యుద్ధంలో తటస్థంగానే వుంది. ఇంకా ఆర్జెంటైనులో అక్షరాజ్యాలవారి రాయబారులు ఉన్నారు. జపానువారి ఏజంట్లు, జర్మను ఏజంట్లు, ఇటలీ ఏజంట్లు ఇంకా ఆర్జెంటైనుకు ముఖ్యపట్టణమైన బోనైర్సునగరంలో ఉంటూనే వున్నారు అమెరికాలోని యితర రాజ్యాలనుంచి వెళ్లగొట్టబడిన యీ శత్రురాజ్యాల ఏజంట్లు అక్కడ చేరియున్నారు. ఇందుకు ఆర్జెంటైనా ప్రెసిడెంటుకు కాపిటల్లోగారే బాధ్యులు. ఆర్జెంటైను ప్రజలకు కాపిటల్లగారి పద్ధతి రుచించలేదు. కాని ప్రజలు ఆ విషయమై ఆందోళనచేయకుండా ప్రజాందోళనను అణచివేయుటకై కాపిటల్లగారు కొన్ని నిర్బంధ చర్యలను అమలుపరిచారు. అందువల్ల యుద్ధశాఖామంత్రి నాయకత్వమున తిరుగుబాటు జరిగింది. కాపిటల్లో గారి ప్రభుత్వం తొలగింపబడి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయబడింది. ఈ కొత్త ప్రభుత్వం అక్షరాజ్యాలతో సంబంధమును విడగొట్టుకొనుటకు సిద్ధమైయున్నది. ఆర్జెంటినాలో జరిగిన ప్రజావిప్లవము ఫాసిస్టు ప్రతికూలపక్షముయొక్క తిరుగుబాటుగా నున్నది.

డిగాల్-జిరాసేనానుల ఏకీభావం

ఫ్రెంచి రాజ్యాల పరిపాలనా వ్యవహారముల కన్నింటికిని బాధ్యత వహించగల స్వతంత్ర ఫ్రెంచి పరిపాలక వర్గమును డిగాల్ సేనానియున్ను జిరాసేనానియున్ను కలిసి ఏర్పాటుచేసిరి శత్రువుల వశమైకాని ఫ్రెంచి సామ్రాజ్యభాగములను యీ పరిపాలకవర్గము పరిపాలించును. ప్రజాప్రతికూల వైఖరి నవలంబించిన పెటేను ప్రభృతుల కిది పెద్దదెబ్బ.

అమెరికను వర్తకపు ఒడంబడికల గడువు హెచ్చింపు

అమెరికా ప్రభుత్వము యితర దేశాలతో వ్రాసికొనియుండిన వర్తకపు ఒడంబడికల గడువును మరొక రెండు సంవత్సరములు హెచ్చింపుటకు అమెరికాప్రభుత్వం నిర్ణయించింది. అంతర్జాతీయ వ్యాపారమును వృద్ధిచేయుటవల్ల అంతర్జాతీయ సామరస్య సాహచర్యము వృద్ధి కాగలదని అమెరికా విదేశాంగ కార్యదర్శియగు కార్డెలహుల్లు గారు సిద్ధాంతీకరించిరి. గత 9 సంవత్సరములనుండియు అమెరికాప్రభుత్వం అవలంబించిన అంతర్జాతీయ వ్యాపార సంబంధములను మరొక 2 సంవత్సరాలవరకు అమెరికాప్రభుత్వం పొడిగించివేసినది.

ఆహారవిషయిక మహాసభ

మిత్రరాజ్యాల ఆహారవిషయిక మహాసభ అమెరికాలో మొన్న సమావేశమైనది 45 రాజ్యాల ప్రతినిధులు యీసభకు హాజరైనారు. ప్రపంచంలో ఆహారపదార్థాల గూర్చిన అయారాజ్యాల సమస్యలన్నిటిని పరిశోధించుటకు యీ సభవారు కొంతవరకు పూనుకొని చాందీప్రస్తావన చేసిరి రెండువారాల సమావేశంలో అంతకంటె ఎక్కువపని ఆ సభలో జరుగునని ఎవరూ తలంపజాలరు. ఈ ఆహారపదార్థాలు అంతర్జాతీయ సరఫరాల విషయమై సలహాల నిచ్చుచుండులకై ఒక సలహాసంఘము ఏర్పాటు చేయబడినది. అన్ని మిత్రరాజ్యాలవారికి ఆ సలహాసంఘము కొన్ని సలహాల నిచ్చుచుండును. అన్ని రాజ్యాల ప్రజలకు ఆహారవస్తువుల కొరతలేకుండా అన్ని రాజ్యాలు సుఖముగా ఉండవలెనంటే అటువంటి అంతర్జాతీయ సంఘమొకటి ఉండాలి.

డర్బన్ కౌన్సిలు భారతీయులను అణచివేస్తున్నది

ద. ఆఫ్రికా భారతీయుల ఆరోపణలు

డర్బన్, జూన్ 7:—

నదీతీరమున గల పట్టణంలో భారతీయులధామములపై వారిహక్కు తొలగింపబడుటగూర్చి అధికారిస్తూ సేటాలు ఇండియన్ అసోసియేషను డర్బను పట్టణపు సమస్తానువాసిన లేఖలో డర్బను కౌన్సిలుకు భారతీయులను పూర్తిగా అణగద్రొక్కు ఉద్దేశ్యం ఉన్నదని ఆరోపణ గావింపబడెను. దక్షిణాఫ్రికా హౌస్ మెంటులో భారతీయుల హక్కులకు ప్రతికూలంగా గావింపబడిన చట్టమును డర్బను కౌన్సిలు సభ్యులు తీవ్రముగా బలపరచినందున భారతీయులను అణగద్రొక్కాలనే భావం వారికున్నదని స్పష్టమవుచున్నట్లు యీ లేఖలో వ్రాయబడెను. భారతీయుల భూములపై వారికి హక్కును లేకుండా చేయు యత్నమును యీ సంఘము తీవ్రముగా ప్రతిఘటించునని తెలుపబడెను.

అర్జెంటైనా క్రొత్తప్రభుత్వంలో కలతలు

రాసన్ రాజీనామా - రామిరెజు అధ్యక్షుడు

ఆక్సిసుతో సంబంధవిచ్ఛేదమును గురించి వివాదం

బ్యూనస్ ఎయిర్స్, జూన్ 7:—

అర్జెంటైనా క్రొత్త ప్రభుత్వమునకు అధ్యక్షులను రాసన్ గారు రాజీనామా యిచ్చిరి. "కాపిటల్లో ప్రభుత్వమును తొలగించు సంకల్పము నెరవేరినది. క్రొత్త ప్రభుత్వమునకు అధ్యక్షులుగా నేను ప్రమాణము స్వీకరింపవలసియుండెను. కాని క్రొత్త మంత్రివర్గములో ఎవరెవరుండవలెనను విషయమై అభిప్రాయభేదము లేర్పడుటచేత నేనీపదవియందుండజాలను. అందువల్ల రామిరెజుగారికి రాజీనామా అందచేసితిని." అని రాసన్ గారు ప్రకటించిరి.

జర్మనీ ఇటలీలతో సంబంధము త్రెంపుకొను విషయమున కలిగిన అభిప్రాయ భేదములే రాజీనామాకు కారణమని లండనులో సమాచారము తెలిసెను.

రామిరెజుగారే అధ్యక్షులు

సర్వసేనాని పదవిని ప్రభుత్వాధ్యక్ష పదవిని తామే చూచుకొందురు, అని రామిరెజుగారు ప్రకటనచేసిరి.

విదేశాంగమంత్రి రాజీనామా

క్రొత్తప్రభుత్వంలో విదేశాంగమంత్రిగా నియమితులైన డా॥ మెస్సో మార్టినెజుగారు కూడ రాజీనామా దాఖలుచేసిరి.

మంత్రివర్గ సమావేశములో పూర్తిగా చర్చలు జరిగి తర్వాతనే రాసన్ గారు అధ్యక్ష పదవిని త్యజించిరి.

క్రొత్త విదేశాంగ మంత్రి, స్టోర్నీ గారు. మంత్రివర్గంలోనున్న ఇతరులు ఇంటీరియర్ శాఖామాత్యులు గిల్బర్టుగార్లు, ఆర్థికమంత్రి గాలిండెజుగారు, యుద్ధమంత్రి ఫారెల్ గారు, నౌకాదళ శాఖామంత్రి జెనిటో న్యూరోగారు, వ్యవసాయమంత్రి మేపజ్ గారు, పబ్లిక్‌వర్క్సు శాఖమంత్రి సార్మియెంటో గారు.

ప్రజలకు హెచ్చరిక

"ప్రజలు శాంతముగా నుండవలెను. లేనిపోని వదంతులు నమ్మరాదు. ఇటువంటి వదంతులు వ్యాపింప జేయువారు కఠిన శిక్షలకు పాత్రులగుదురు. రామిరెజుగారు రాజీనామా ఇయ్యలేదు. వారి చేతిలో అధికారమున్నది. వారే ప్రభుత్వాధ్యక్షులు. సైన్యము వారి పక్షమునన్నది." అని అర్జెంటైనా ప్రభుత్వము, ప్రకటన, ద్వారాను రేడియో ద్వారాను హెచ్చరికచేసెను.

'రిపల్స్ మరమ్మతు'

లండను, జూన్ 7:—

1941 డిసెంబరులో మలయా కావల ప్రిన్స్ ఆఫ్ వేల్సుతో బాటు మునుబడిన బ్రిటిషు యుద్ధనౌక రిపల్స్ తిరిగి పనిచేసేట్లు చెయ్యటానికి జపాను ఇంజనీర్లు పనిని ప్రారంభించినారని టోక్యో రేడియో తెలిపింది.

టోటాన్‌తో జపాను రాయబారి సంభాషణ

లండను, జూన్ 7:—

మాస్కోలోని జపాను రాయబారి సోబెక్ శాటోగారు శుక్రవారం మాట్లాడ్ గారితో సందర్శించి 1 గంటసేపు సంప్రదించారని జపాన్ రేడియో చెపుతోంది.

గారు, నౌకాదళ శాఖామంత్రి జెనిటో న్యూరోగారు, వ్యవసాయమంత్రి మేపజ్ గారు, పబ్లిక్‌వర్క్సు శాఖమంత్రి సార్మియెంటో గారు.

ప్రజలకు హెచ్చరిక

"ప్రజలు శాంతముగా నుండవలెను. లేనిపోని వదంతులు నమ్మరాదు. ఇటువంటి వదంతులు వ్యాపింప జేయువారు కఠిన శిక్షలకు పాత్రులగుదురు. రామిరెజుగారు రాజీనామా ఇయ్యలేదు. వారి చేతిలో అధికారమున్నది. వారే ప్రభుత్వాధ్యక్షులు. సైన్యము వారి పక్షమునన్నది." అని అర్జెంటైనా ప్రభుత్వము, ప్రకటన, ద్వారాను రేడియో ద్వారాను హెచ్చరికచేసెను.

రామిరెజుగారే అధ్యక్షులు

సర్వసేనాని పదవిని ప్రభుత్వాధ్యక్ష పదవిని తామే చూచుకొందురు, అని రామిరెజుగారు ప్రకటనచేసిరి.

విదేశాంగమంత్రి రాజీనామా

క్రొత్తప్రభుత్వంలో విదేశాంగమంత్రిగా నియమితులైన డా॥ మెస్సో మార్టినెజుగారు కూడ రాజీనామా దాఖలుచేసిరి.

మంత్రివర్గ సమావేశములో పూర్తిగా చర్చలు జరిగి తర్వాతనే రాసన్ గారు అధ్యక్ష పదవిని త్యజించిరి.

క్రొత్త విదేశాంగ మంత్రి, స్టోర్నీ గారు. మంత్రివర్గంలోనున్న ఇతరులు ఇంటీరియర్ శాఖామాత్యులు గిల్బర్టుగార్లు, ఆర్థికమంత్రి గాలిండెజుగారు, యుద్ధమంత్రి ఫారెల్

ఆల్జియర్సులో క్రొత్త ఫ్రెంచి ప్రభుత్వము

అతిముఖ్యమగు నిర్ణయములు చేసినది

ఆల్జియర్సు, జూన్ 7:—

స్వతంత్ర ఫ్రెంచినాయకులైన డిగాల్ గారికిని, జీరోగారికిని కుదిరిన ఒడంబడిక ఫలితంగా ఫ్రెంచి నేషనల్ కమిటీ అన పేరుతో యేర్పడిన సంఘము, ఫ్రాన్సు సంపూర్ణముగా శత్రువు పట్టునుండి విడిపడు వరకు ఫ్రెంచి ప్రదేశములమీద అధికారము కలిగియుండుటకు నిశ్చయమయ్యెను. దీనికే ఫ్రెంచికమిటీ ఆఫ్ లిబరేషను అని కూడ పేరు.

ముఖ్యమగు నిర్ణయములు

ఈ కమిటీ నేడుదయం అతి ముఖ్యమగు నిర్ణయములు చేసెను. అవి తర్వాతగాని ప్రకటింపబడవు.

కమిటీ సభ్యులు

కమిటీలో ఈ క్రిందివారు కలరు. 11 విదేశాంగ వ్యవహారశాఖకు మాసిగ్లీ గారు, ముస్లిముప్రజల వ్యవహారమును గమనించుటకు కాట్రూగారు, కలసరాజ్యములను చూచుటకు రెనీప్లెవెగారు, ఇంటీరియరు శాఖకు ఆండ్రే ఫిలిప్ గారు, ఉత్పత్తి వర్తక శాఖలకు ఆండ్రేడీ యెతెల్మ్ గారు.(వీరందరు డిగాల్ పక్షమునకు చెందినవారు). వర్తక నావల ప్రయాణసౌకర్యముల శాఖకు రెనీ మెయరుగారు, న్యాయశాఖకు జూల్స్ అబడీగారు, ఆర్థికశాఖకు మర్విల్లీ గారు.(వీరన్నగా జీరోగారి ప్రతినిధులు) ప్రచారశాఖకు హెన్రీ బారెటుగారు. కార్మికశాఖకు ఎడ్రియెన్ గారు (వీరిరువురు అంతర్జాతీయసమితిలో ఉద్యోగులుగా నుండినవారు) కమిటీ సభ్యులకు కమిసార్లనిపేరు.

కమిటీ అధ్యక్షులు

కమిటీకి జీరో డిగాలుగార్లు అధ్యక్షులు. ఈ అధ్యక్షులే ఈ ఫ్రెంచిప్రభుత్వము తిరిగి ఇతర దేశములకు ఫ్రెంచి రాయబారులను నియమించుదురు. ఇతర దేశముల రాయబారులతో వ్యవహరించుదురు.

యుద్ధ సంఘము

ఈ కమిటీ యుద్ధసంఘము నొకదానిని నియమించెను. ఆ యుద్ధసంఘము యుద్ధసంబంధమగు వ్యవహారములను చర్చించి తీర్పునిచ్చుటకు కార్యక్రమములను నిర్ధారించును.

జీరో, సర్వసేనాని

జీరోగారే సర్వసేనానిగా నుందురు. యుద్ధమంత్రిగా జాన్జెర్ గారు ఉందురు కాని డిగాల్ గారు కారు.

నొస్సుబాయిసర్ గార్ల బదులు

ఉత్తరాఫ్రికాలో మొరాక్కో గవర్నరు జనరలుగా నొస్సుగారి స్థానమునను, డాకరు గవర్నరు జనరలను మాయిసర్ గారి స్థానమునను ఎవరు నియమితులగుదురను విషయము సరిగా తేలలేదు. నొస్సుబాయిసర్ గార్లు డిగాల్ గారిని సంతృప్తిపరచుటకై రాజీనామాల నిచ్చియుండిరి. నొస్సుగారికి బదులు పాక్సుగారును, బాయిసర్ గారి బదులు బ్రూసెల్ గారును ఆపదవులను స్వీకరింపవచ్చును.

సిరియాలో కాట్రూగారి బదులు హెల్లూగారు పనిచూచుకొందురు.

లండనునుండి డిగాల్ గారు కొందరుద్యోగులను తెప్పించిరి. ఇంతవరకు విడివిడిగా పనిచేయుచుండిన డిగాల్ జీరోగార్ల ఉద్యోగులు ఇప్పుడు ఒక్కటిగా పనిచేయవలసిన పద్ధతులను వీరు నిరూపింతురు.

అట్లాంటికు ప్రకటన ఆచరణలోకి వస్తున్నది

ఆహారసభలో రూజ్వెల్టు వివరణ

వాషింగటను, జూన్ 7.—

"హాట్ స్ప్రింగ్సులో జరిగిన అంతర్జాతీయ ఆహారసభ మానవజీవితంలో నూతన శకారంభానికి చిహ్నం. దీనితో అట్లాంటికు ప్రకటనయందు ప్రకటింపబడిన ఆదర్శాలు అమలులోకి వస్తున్నవి." మిత్రరాజ్యాల ఆహారవిషయక మహాసభకై అమెరికాకు విచ్చేసియుండిన ప్రతినిధివర్గములకు వైటు హౌసునుభవనమందు స్వాగతమొసంగుచు ప్రెసిడెంటు రూజవెల్టుగారు ఉత్సాహపూరితముగ పల్కిరి. వారాసందర్భమునందు కంకను ఇటుల నుడివిరి:—

ఇటువంటి నూతన శకారంభసూచక మహాసభకు విచ్చేసిన మీకు స్వాగతమొసంగుట మాకు సంతోషకరముగా నున్నది. ఇది నూతన శకారంభ సూచన మని నొక్కివక్కాణించుచున్నాను. ఎందుకల్ల నవగా మిత్రరాజ్యాల మహాసమావేశం ఇదే మొదటిది. మిత్రరాజ్యాలన్నియూ ఏకముఖంగా అయికమత్యంతో పనిచేయుచున్నవని యీ మహాసభ రుజువుచేయుచున్నది. యుద్ధమును సాగించుటవిషయములోనే గాక, యుద్ధానంతరంశాంతిసంస్థాపన జరిగినప్పుడు చేయవలసిన పనుల విషయములోను మిత్రరాజ్యాలు ఏకీభవించి పనిచేయ నిశ్చయించిన పని యీ సభావిమర్శనవల్ల ఋజువగుచున్నది. అట్లాంటికుకు ప్రజాశికలోని 7 వ నిబంధనలో చెప్పబడిన ప్రకారంగా సమానఅభిప్రాయ తత్త్వములు గల రాజ్యాలు పరస్పరముగా సంప్రతించుకొని పరస్పర సహాయములను పెంపొందవలెను. అట్లాంటికుకు ప్రజాశికలోని పదవ నిబంధనకు తార్కాణంగా యీ ఆహారసమస్యా సభ సమావేశమైనది.

మీరందరును మానవకోటికి ముఖ్యజీవనాధారమైన వ్యవసాయమును గురించిన విషయములను చర్చించారు. మానవకోటికంతకును అవసరమైన ఆహారపదార్థముల విషయమై మీరు చర్చించారు. ఇతర వ్యాపార వ్యవహారములలో పనిచేసేవారికంటె రెట్టింపుజనం వ్యవసాయములో నిమగ్నులై కృషిచేస్తున్నారు. బిడ్డ మొదలుకొని వృద్ధులవరకు అందరికీ బలవర్ధకమైన ఆహారం కావాలి. కాబట్టి ప్రతి రాజ్యములోని ప్రజలకున్ను తగిన ఆహారము లభించేటట్టుగా శ్రద్ధవహించవలసిన బాధ్యత ఆ రాజ్యములోని ప్రభుత్వములవారిపైవున్నది ఆదేశములోని ప్రజలపైయున్నది. అన్ని రాజ్యాలవారున్ను కలిసి వ్యవహరించినచో తప్ప అన్నిరాజ్యాలవారికి ఆహారవస్తువులు సమృద్ధిగా లభించవు ఈ ధర్మసూత్రమును నేనుకూడా ఆమోదిస్తున్నాను. ఏయేదేశానికి ఏయే ఆహారపదార్థములు కావలెనో మీరు సవిమర్శగా పరిశీలించియున్నారు. యుద్ధానంతరం అనేక ఆహారవస్తువులకొరత ఏర్పడును. అట్టి కరువుకాలంలో ఆహారవస్తువులను వివిధ దేశాలలో యెట్లా విభజించుకోవలెనో యీ తాత్కాలిక కష్టకాలము తొలగిపోయిన పిమ్మట యే విధంగా చిరకాలం ఆహారవస్తువులను ఆయాదేశాలవారు విభజించుకొనవలెనో యీ విషయములనన్నింటిని మీరు చర్చించియున్నారు.

అంతర్జాతీయ ఆహారసమస్యలంతటి పెద్ద విషయములో మీరు సమగ్రంగా పరిశీలించుచు అవి యింతటి పెద్ద విషయములైనను వాటిని పరిష్కరింపక తప్పదని మీరు కృతనిశ్చయులైనారు.

ప్రపంచంలో 200 కోట్ల మానవులున్నారు. అందులో నూటికి 80 వంతు మానవకోటిగల మిత్రరాజ్యాల ప్రతినిధులు యీ సభలో సమావేశమైనారు. దేశంలోని ప్రజలందరికిన్నీ పుష్టియైన ఆహారాన్ని సప్లయి చేయవలసినంతవరకు సప్లయి కావడంలేదు. కాని, అందరికీ కావలసిన ఆహారాన్ని సమకూర్చుటకు ప్రయత్నాలు ఇదివరలో జరుగలేదు ఇప్పుడు జరుగనున్నది.

యుద్ధానంతరం కొలది స్వల్పకాలం చాలా కష్టకాలంగా ఉండగలదు. ఈస్వల్ప కష్టకాలంలో ఎక్కువ సరకు ఉత్పత్తిచేయడం మితంగా వాడుకొనడం అవసరం. ఆరెండుపక్షాలు ఏవిధంగా జరుగవలెనో వీరు చర్చించిరి.

అటుపిమ్మట చిరకాలం ఆయారాజ్యాలలో ఉత్పత్తిఅగు ఆహారవస్తువుల పరస్పర రవాణాలగూర్చి వీరు మాట్లాడిరి. పంటల ఫలసాయములు వృద్ధిచేయుటకు తగిన సాధనోపాయములను గూర్చి యు, భూమిని సర్దుబాటుచేయుటను గూర్చి యు వీరు చర్చించిరి. పంటలను యెక్కువగా పండించుటలో మనలో మనకుగల శాస్త్రజ్ఞానమును అందరూ వినియోగించుకొనుటకు యీసభలో నిశ్చయించిరి. ఈవ్యవసాయ శాస్త్రజ్ఞానము కూడా నూతన పరిశోధనల ద్వారా వృద్ధిచేయబడును.

లేమియున్ను భీతియున్ను అవి బాధాభావ సంబంధంగలవి. లేమి తొలగిపోవుటయే, ప్రాణభీతి తొలగిపోవుటయే. ప్రతి మానవునకూ జీవితావసరములను వస్తువులలోపము లేకుండా సమకూర్చుటకు మనము ప్రయత్నించాలి. ప్రతి మానవుడు తనజీవితానికి భంగం కలుగనట్టి ధైర్యంతో శాంతంగా సంసారం చెయ్యుకలిగి యుండాలి. ఇటువంటి సుభిక్షప్రపంచమును నెలకొల్పుటకు అన్నిరాజ్యాలవారూ కలిసి కృష

EDUCATIONAL

ANDHRA UNIVERSITY
Revised Notification Regarding Admissions to Honours Chemistry and Technology Classes.

THANKS TO THE KINDNESS with which the Vice-Chancellor of the Madras University and the Director of Public Instruction and other authorities concerned extended their help, it is hereby notified that admissions will be made to the Third year classes in the Honours Chemistry and Technology Departments and to the Post-Graduate Chemistry courses as usual. Only the number of admissions to Honours Chemistry will be reduced to six.

Applications for admissions should be addressed to the Principal, University Colleges, Guntur, so as to reach him on or before the 30th of June 1943. The term is expected to commence from about the 15th July 1943.

The classes will be conducted at Madras, the Graduate classes at the Presidency College, and the Post-Graduate courses at the Bio-Chemistry laboratory of the Madras University.

Madras 6-6-43 | K. V. GOPALASWAMY, Registrar.

నోటీసు

లింగం వెంకటరామయ్య, పేలాలకొండయ్య అను జాయింటుపేర్లతో కర్నూలులో ది 2-6-1943 వరకు వుండిన మరాఠ అంగడిలో నాకుండిన యావత్తుహక్కులను పేలాల కొండయ్య అనువారికి వదలుకొనివున్నాను. సదరు అంగడి అందువలన dissolve అయి వుంటున్నదనియు, అందులో నాకు యేలాటి హక్కు భాగ్యతలులేవనియు తెలుపదమైనది.

కర్నూలు 3-6-43 } ఇట్లు, లింగం వెంకటరామయ్య.

చేలం నోటీసులు

తిరుమల తిరుపతి దేవస్థానముల బంగారు వెండి నగైరా

తిరుమల తిరుపతి దేవస్థానములలో రాబడిన బంగారు, వెండి నగలు వగైరా వస్తువులు 1943 సంవత్సరం జూన్ నెల 21 తేదీ సోమవారం పగలు 1 గంట మొదలు, తరువాత యేలం పూర్తి అగువరకు ప్రతిదినమున్ను పగలు 12 గంటలకు ప్రారంభించి తిరుమల తిరుపతి దేవస్థానం, కచ్చేరిలో కమిషనరువారి గదిలో యేలం చేయబడును. సదరు యేలంలో పాడుకోరువారు, ముందుగా రూ 200 లు ధరావతు కట్టవలయును.

(సం.) బి. వి. శ్రీహరిరావు, కమిషనరు. 31-5-43

పాఠశాల రిషివాలీ

6-18 సంవత్సరాల బాల, బాలికలకు నివాసపు పాఠశాల. జూన్ 16 వ తేదీన తెరువబడును. తెలుగు, అరవముల ద్వారా బోధించబడును.

అడిషనులకు యిప్పటినుంచే దరఖాస్తులు పెట్టుకొనవచ్చును.

ప్రిన్సిపాల్, రిషివాలీ పోస్టు.

ఈ వలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు. 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTS MANUFACTURING CO. P. B. 330, LAHORE.

సవామేహం, మేహ పొడలకు

పాలసుగంధితైలం

సవామేహము, మేహ పొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో సజాయుధం. 20 తోలా డబ్బి రు 1-8-0. వి. పి. రు 0 7-0.

పి. శి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

స్వభాను సం॥ జ్యేష్ఠ శు॥ షష్ఠి 1943 సం॥ జూన్ 9 బుధవారం

బు॥ ష మ 2-19 ఉషు రా 3-54 వర్జ్యం మ 2-42 ల 4-28 కు.

శు॥ సప్తమి జూన్ 10 గురువారం

సు॥ ప మ 3-57 పుష తె 6-1 వర్జ్యం ఉ 12-36 ల 2-21 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ జ్యేష్ఠ శు॥ పంచమి మంగళవారము

కార్యోన్ముఖులు గావాలి

మా విలేఖరుల రిపోర్టుల మూలముగా గానీ, మా సంపాదకీయ వ్యాఖ్యల ద్వారా గానీ రాయలసీమలోని క్షామపరిస్థితులను ఈ వరకెన్నో మారులు మా పాఠకుల దృష్టికి తెచ్చే వున్నాము. క్షామ బాధాపీడితుల సహాయార్థం ఆంధ్ర మహాసభవంటి ప్రముఖ ప్రజాసంస్థ వెంటనే తగు చర్య గైకొననలసిందని కూడా హెచ్చరించాము. నిన్న బెజవాడలో సమావేశమైన ఆంధ్రమహాసభ కార్యసంఘంవారు రాయలసీమ క్షామనివారణ నిధిని సముకూర్చగలందులకై వివిధ పక్షాయకులతో ఒక సంఘాన్ని నిర్మాణం చేయటానికి నిశ్చయించారు. ఆంధ్ర మహాసభాధ్యక్షులు సర్ విజయరాగారు 'శుభమస్తు' అని వెయ్యిరూపాయల విరాళంతో ఈ నిధిని ప్రారంభించారు. సభలకూ, చర్చలకూ, తీర్మానాలకు కాలం గడిచిపోయింది. ఇప్పుడు కావలసింది కార్యనిర్వహణం. ప్రస్తుత క్షామపరిస్థితుల్లో బాధితులకు సహాయ మెంత త్వరగా అభిస్తే దాని విలువ అంత హెచ్చు. రోజులు గడిచినకొద్దీ ప్రజల కష్టనష్టాలు మరింత అతిశయించక తప్పదు. కాబట్టి, వెంటనే కార్యోన్ముఖులవడం ఈసంఘంవారి ప్రధాన కర్తవ్యం. వారు వీరనే పట్టింపు లేకుండా వివిధపక్ష నాయకులను ఈ సంఘంలో సభ్యులుగా ఎన్నుకోవడం హర్షింపదగిన విషయమే. ఈ సంఘ సభ్యులపేర్లను ప్రకటించటానికి తడ వేర్పడరాదు. వెంటనే వీరు వివిధమండలాల్లో సంచారం చేసి, నేరుగానూ, స్థానికము లైన ఉపసంఘాల ద్వారానూ నిధిని పోగు చేయవలెను.

రాయలసీమలో కరువు ప్రబలి వుండే ప్రాంతాల్లో స్థానికుల అక్కరలను విచారించి ప్రభుత్వం వారివల్లనూ, రైల్వే కంపెనీవారి వల్లనూ కాదగిన సహాయాన్నంతా కలగచేసుకోవటం కూడా ఈ సంఘంవారు చేయదగిన పనుల్లో నొకటి. ఈ విధంగా ప్రభుత్వంవల్ల సముకూర్చుకోదగిన సౌకర్యాలన్నిటిని సేకరించుకొని, ప్రజలు శక్తి మంచనలేక తమవిధిని నెరవేర్చి నట్లయితే క్షుధార్తులైన రాయలసీమ సోదరులకష్టాలు కొంతవరకు గట్టెక్క గలవు. సెప్టెంబరుమాసంలో బళ్లారిలో జరుగనున్న వార్షికసమావేశం లోపుగా ఆంధ్రమహాసభవారికి కార్యాన్ని పూటకతో సాధించి నట్టయిన సరాకారు, రాయలసీమ ఆంధ్రుల ఐకమత్యం దృఢతరమై సత్వరాంధ్రరాష్ట్ర ప్రాప్తికి దారి తీయవచ్చు.

బియ్యపు కరువు

బియ్యం సరఫరా విషయంలో చెన్నరాష్ట్ర పరిస్థితి బెంగాలులో కంటె మేలుగా వుండవచ్చు. అందుచేత శ్రీ నళినీరంజన సర్కారు గారు వంగరాష్ట్రమంత్రివర్గ ధర్మను ఖండిస్తూ, చెన్నరాష్ట్ర పరిస్థితులపట్ల సంతృప్తిని ప్రకటించడంలో ఆశ్చర్యం లేదు. కాని, ఈ రాష్ట్రపరిస్థితు లైనా తృప్తికరంగా లేవనటానికి వారం, పదిరోజులుగా చెన్ననగరంలో బియ్యానికై ప్రజలు పడుతూన్న అగచాట్లే ప్రబలనిదర్శనం. బయటనుంచి నగరంలోకి దిగుమతి అయ్యే బియ్యంలో గానీ, వారం వారం నగరంలో ప్రజల కొనుగోలుకుగాను విడుదల చేయబడే సరఫరాలో గానీ లోటేమీ జరగటం లేదని అధికారులు సాటిచెపుతున్నప్పటికీ, ప్రజలకు మాత్రం కడగండ్లు తప్పటంలేదు. ముఖ్యంగా ఈ యిబ్బందికి లోనవుతున్నవారు మధ్యతరగతి ప్రజలున్నూ, పేదసాదా కొనుటకు కొని తినే పేదవారూ అవటంచేత, వీరు అధికంగా బియ్యం కొని నిలవ జేసుకొంటూ వుంటం చేతనే ఈ కరువేర్పడిందన్న అధికారుల వాదం నమ్మదగింది కాదు. ఒక్కొక్క దుకాణంవద్ద వందల కొలది ప్రజలు, గంటల తరబడి కాచుకొని వుండి, చివరకు చారెడు బియ్యం కూడా దొరకకనే వదనాలతో ఇండ్లకు మరలిపోవటం చూచి ఏ మానవుడి హృదయం నీరుగాదు? పరిబియ్యమే తినటానికి అలవాటు పడిన ప్రజలనేకులు ఈ బాధలు పడలేక గోధుమ ఆహారాన్ని అలవరచుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు ఆత్మసంతృప్తి చూపటం నిజంగా ఆశ్చర్యకరం.

బియ్యపు కరువుకుతోడు నగరంలో కూరగాయలవెల ఆకాశాన్నంటుతున్నది. సామాన్యకుటుంబీకులు ఆకుకూరల నైనా కొనలేకుండా వున్నారు. బియ్యపుకరువుకూ కూరగాయల వెలల పెరుగుదలకూ ఏమి సంబంధమో వూహించ లేకున్నాము. కార్పొరేషనువారూ, కలెక్టరుగారూ ఈ విషయంకూడా శ్రద్ధగా యోచించి, నివారణోపాయాలను వెతక కోరుతున్నాము.

చక్కెర సమృద్ధిగావుంది

ఇండియాప్రభుత్వ సుగర్ కంట్రోలరు ప్రకటన

షిమ్లా, జూన్ 7:—

ఇండియాప్రభుత్వ సుగర్ కంట్రోలరు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

ఈసంవత్సరము చక్కెర ఉత్పత్తిచేయు ఋతువు సమాప్తమైనది. ముఖ్యఫాక్టరీలలో ఒక్క మాండ్యాయందలి మైసూరు సుగర్ ఫాక్టరీమాత్రము పనిచేయుచున్నది. ఉత్పత్తి చాలా బాగా జరిగినది. రాష్ట్రములందలి మార్కెట్లలో చక్కెర సమృద్ధిగా నున్నది. చక్కెర అదనముగానున్న బీహారు, సంయుక్తాలు రాబోవు 5 మాసములలో ఇతరరాష్ట్రములకు 2 లక్షల 60 వేల టన్నులుమాత్రము దొరుకుటకే చేయవలసియుండును.

చక్కెర ఎగుమతులు

దేశమునుండి చక్కెర విస్తారముగా ఎగుమతియగుచున్నదని ప్రజలు కొన్నిచోటు లనుకొన్నారు. కాని యిది వాస్తవమాకాదు. దేశములో ఉత్పత్తియైన మొత్తముచక్కెర 10 లక్షల 70 వేల టన్నులు. దీనిలో నూటికి 1.4 వంతులు అనగా 15 వేల టన్నులుమాత్రము ఆఫ్‌గనిస్థానము, పర్షియన్ గల్ఫు, సౌదీ అరేబియా మున్నగు పరిసర దేశములకు ఎగుమతిచేయ నిర్ణయింపబడినది. ప్రయివేటు వ్యక్తులు చక్కెర దొంగుమతిచేయ కీలులేదు. పరిసర దేశములకు పంపుట కంగీకరించిన చక్కెరను సుగర్ కంట్రోలరు ఆయా ప్రభుత్వప్రతినిధుల కందజేయుచున్నాడు. తాత్కాలికముగా సింహళమునకు పంపిన 2 వేల టన్నులు గాక యింతవరకు 15 వందల టన్నులుమాత్రమే దొంగుమతి చేయబడెను.

దేశంలో స్థితి

అరెస్టులు - శిక్షలు

నరహరిపారెఖుగారికి శిక్ష

గుజరాతు రాష్ట్రీయ హరిజన సేవక సంఘం అధ్యక్షుడున్ను, సబర్మతీ హరిజన ఆశ్రమం మేనేజరున్ను అయిన నరహరిపారెఖుగారు హరిజన ఆశ్రమంలోనే ఒక గదిలో వుంటున్నారు. ఈమధ్యను పోలీసువారు ఆశ్రమానికివచ్చి పారెఖుగారి గదిని సోదాచేశారు. కొన్ని కాగితాలను తీసుకొని పోయారు. పారెఖుగారిమీద కేసుచేశారు. అహమదాబాదు సిటీ మేజస్ట్రేటు నిన్న 7 నే పారెఖుగారికి డి. ర. చట్టం కింద తొమ్మిది నెలలు కఠినశిక్షను పుస్తకాల రిజస్ట్రేషను చట్టం కింద మూడు నెలలు విడి శిక్షగాను వేశాడు.

రాజకీయ ఖైదీని సెక్యూరిటీ ఖైదీగా చేశారు

అస్సాములోను నిజ్జనహేలీ డివిజనులో కాంగ్రెసు నాయకుడైన నికుంజ బెహారీ గోస్వామిగారి కిదివరకు జాలనుసెలలు ఖైదు శిక్ష వేశారు. గోస్వామిగారిని సెక్యూరిటీ ఖైదీగా చెరసాలలో వుంచవలసిందని రాష్ట్రీయ దొరతనంవారి రిప్పుడు వుత్తరువు చేశారు.

అజాదు పత్రికా సంపాదకునిమీద కేసు

కరాచీలో మూల్చీ అబ్దులుకరీం చిట్టీగారి సంపాదకత్వంకింద దేశభాషలో అజాదు అనే దినపత్రిక వెలువడుతూ వున్నది. దీనిలో రిజిస్టర్డైన ఒక వ్యాసమును ప్రకటించారని పోలీసువారు చిట్టీగారిమీద కేసు చేశారు.

రాజకీయఖైదీల విడుదల - 24 మందిని వదిలేశారు

బ్రోచి జిల్లాలోని రాజకీయఖైదీలలో సెక్యూరిటీలను 24 మందిని యేమరతుకున్ను లేకుండా చెరసాలలనుంచి వదిలేశారు.

భోపట్కరుగారి విడుదల- నిర్బంధావాసపు ఉత్తరువు

సింధుఅసెంబ్లీ కాంగ్రెసుపార్టీ సభ్యుడైన డాక్టరు భోపతులాలు భోపట్కరుగారిని నిన్న 7-వ తేదీని కరాచిజిల్లా జయిలునుంచి వదిలేశారు.

నిన్న కరాచీజిల్లా జయిలునుంచి వదలబడిన భోపట్కరుగారు నాలుగురోజుల లోపున కరాచీనుంచి వెళ్లిపోవలెనని వెంటనే అధికారులు వుత్తరువుచేశారు.

సింధులో యితరజిల్లాలలో శిక్షించబడి కరాచీజిల్లా జయిలులో సెక్యూరిటీ ఖయిదీలుగా వుంచబడినవారిని మరి యిద్దరినికూడా నిన్న 7-వ తేదీని వదిలేశారు.

పోలీసు సబుయిన స్పెక్టరుకు నిర్బంధావాసము

అస్సాములో జొరహాటుగ్రామస్థుడయిన రాజేంద్రనాథబారువా గారు నాగాంగులో పోలీసుసబుఇన స్పెక్టరుగావున్నారు. నాగాంగులో న్యాయవాదిగా పనిచేసే నిమిత్తం బారువాగారు 1942 నవంబరునెలలో సబుయిన స్పెక్టరు వుద్యోగానికి రాజీనామా నిచ్చారు. పోలీసుచట్టం 29 వ సెక్షను కింద ఎసెన్షియలు సర్వీసు ఆర్డినెన్సు కింద బారువాగారిమీద కేసుచేశారు. నాగాంగులో మేజస్ట్రేటు యీ కేసును కొట్టివేశాడుగాని బారువాగారు నాగాంగుజిల్లాలో వుండగూడదు. మరెక్కడికైనా వెళ్లిపోవలెను అని జిల్లామేజస్ట్రేటు వుత్తరువు చేశాడు.

ముద్దాయిలనందరినీకూడా విడుదలచేశారు

1942 లో సూరతుజిల్లాలో వేదాబీలో కొంతమంది పోలీసుస్టేషనువద్ద దొమ్మిచేశారు వారు స్టేషనులో జొరబడి పోలీసువారి తుపాకులను తోటాలను దుస్తులను నగదున్నుకూడా తీసుకొనిపోయారు. వారు అస్టేషనుకు నిప్పుపెట్టారు. అస్టేషను పూర్తిగా కాలిపోయింది. పోలీసువారు 17 మందిమీద కేసుచేశారు. వీరిలో 5 మంది పశారీ అయారు. వారింకా దొరకలేదు. తక్కిన 12 మందిమీదను కేసు రుజువుకాలేదు. గనుక వారిని వదలివేయవలెనని బ్రోచి సెషన్సుజడ్జి యీనెల 6 వ తేదీని వుత్తరువు చేశాడు.

సిక్కులకు పోలీసువారికి సంఘర్షణ పోలీసువారి గుడిశలకు నిప్పు

లాహోరు, జూన్ 7:—

లాహోరులో జేరాపాహీను గురుద్వారమువద్ద నిన్న 7 వ తేదీని జోరుమేలా వుత్సవము జరిగింది. పెక్కువందలమంది సిక్కులు అక్కడికి వచ్చారు. అక్కడ అదనం పోలీసుదళంవారి నిమిత్తం తాటాకు పాలకను వేశారు. ఒక కనిస్టేబులుకున్ను సిక్కులలో నక్క ముదలివాసికిన్నీ వాగ్వాదం జరిగింది. దానివల్ల సిక్కులకున్ను పోలీసువారికిన్నీ సంఘర్షణం యేర్పడ్డది. సిక్కులు పోలీసువారి గుడిసెలకు నిప్పుపెట్టారు. పదిహేను గుడిశలు పూర్తిగా తగులబడిపోయాయి. మనుష్యుల కెవరికిన్నీ అపాయం కలుగలేదు. డిప్యూటీకమిషనరు మొదలైన పెద్దవుద్యోగులు పలువురు అక్కడికివచ్చి సమాధానమును కలుగజేశారు. సిక్కులందరున్ను వెళ్లిపోయారు. శాంతియేర్పడ్డది.

బర్మా యుద్ధం

కెలెమ్యోపై బాంబులు

మాండలే ప్రాంతాన దాడి

శత్రు బాంబులవల్ల కల్గిన జననష్టం

న్యూఢిల్లీ, జూన్ 7:—

బ్రిటిషు విమానాలు నిన్న కెలెమ్యో ప్రాంతాన శత్రులక్ష్యాలను ఎడతెగకున్నవని ఇండియాకమాండు సంయుక్త యుద్ధపక్షవారు తెలుపుతోంది. శత్రుసైనిక స్థావరాలపై బాంబులు వేయబడెను. మన విమానమొక్కటి కూడా పోలేదు.

వర్షపవనాలవల్ల వాతావరణం అనుకూలంగా లేకపోయినా అమెరికను విమానాలు బర్మాలోని శత్రులక్ష్యాలపై బహుశంగా జాడులు జరిపినవని ఇండియా బర్మాలలోని అమెరికా సేనాధికార్ల ప్రకటన తెలుపుతోంది. వాక్ మొదలైన ఇతర లక్ష్యాలపై మాండలే ప్రాంతాన బాంబులు వేయబడినవి. అక్కడ నూనెగనులకు నష్టంకలిగింది. నీరు పడపోసేయంత్రం ఉండేభవనం ఒకటి దెబ్బతిన్నది. పెద్దనావ ఒకటి ముంచివేయబడ్డది. పాక్కన్‌వద్ద కొన్నిభవనాలు నాశనము చెయ్యబడెను. బ్లెన్‌హీమ్‌వద్ద రైలుబండ్లు రూపులేకుండా చెయ్యబడినవి. మాన్యావద్ద శత్రు బారక్ నాశనమైనట్లు కనుపించినది. మాండలేలోని పరుకులకు గెయూనగోని నాకలకు చాల నష్టముగలిగెను. యావాంగ్ మాన్యా మార్గాలు, అచ్చటి వైర్లకు నష్టముకలిగెను. ఇన్నిబోట్ల దాడిజరిగినా విమానాలేమీ మొక్కవోక తిన్నగా తిరిగి వచ్చినవని.

ఇండియాలోని సమాచారం

పెరల్‌హార్బరు నాటినుంచీ, ఏప్రిల్ 30 వ తేదీవరకు జపాను దాడులవల్ల ఇండియాలో కలిగిన పౌరనష్టాలు 1,699. ఇందులో 16 మంది పోయినవారు 678 గాయపడినవారు. మూడు రాష్ట్రాలపైనా, రెండు సంస్థానాలపైనా దాడి సలుపబడెను. బెంగాల్, అస్సాం, మద్రాసు, త్రిపుర, మణిపూర్ లు. గత ఏప్రిల్‌లో ఇండియాపై తొలిదఫా బాంబులు వేయబడెను అని అధికారికార్యాలు తెలుస్తోంది.

సమీక్ష

గత మాసంలో జపాను ఎనుమతి దిగుమతులపైనా సైనిక స్థావరాలపైనా బ్రిటిషు విమానాల దాడి జరిగి నదీగర్భముపై నున్న నావలు నష్టపోతేపాలు చేయబడినవి. 200 మొదలు 300 వరకు సప్లయినావలు నాశనమొనర్చబడెను లేదా చెడగొట్టబడెను. రాత్రిళ్లు 11 రైల్వేస్టేషనులపైనా, రైళ్లపైనా మోటార్లపైనా దాడులుసాగించబడినవి. అరకాన్‌లోని మాండ్రా, బుతిడాంగులపై అనుదినమూ బాంబులు మరఫిరంగుల శాల్వులు సంధించెను. ఇందువల్ల శత్రువు కెంతయో నష్టము చేకూరియుండవలెను. మాసం చివరరోజుల్లో కాల్మెయి ప్రాంతాన దాడులు జరుగుచుండెను.

శత్రుసంరంభం

శత్రువులు నాలుగుపర్యాయాలు వంగరాష్ట్రఆగ్నేయభాగానమీదా నాశ్రయులపై దాడులు సలిపారు. ఆ దాడులలో ఏ మాత్రం గూడా మనకు నష్టంకలుగజేయ్యలేకపోయ్యారు. కొన్ని ఫైటర్లు పరారాకు వచ్చుచుండెను. ఇందులో 19 శత్రువిమానాలు నాశనమైనవి. మరి 16 నాశనమైయుండవలెను లేదా చెడైనా యుండాలి. ఇందువల్ల వాళ్లు పగదీర్చుకోదలచినటగాంగ్ పైకి 20 బాంబర్లతోనూ 11 ఫైటర్ల తోనూ విజృంభించారు. 19 బ్రిటిషు విమానాలు శత్రువు నచట నెదిర్చెను. రెండురోజులు పోయాక మరి 19 విమానాలను నాశనం చేశామని జపానువాళ్లు ప్రగల్భాలు చెప్పారు. అసలు జరిగిన దేమంటే వాళ్ల విమానాలు రెండు మన విమానాలు రెండు నాశనమైనవి. అయితే మన పైలట్లు భద్రముగా వచ్చినారు. అయితే వాళ్ల విమానాలు అధికముగా ఆరు చెడగొట్టబడినవి. మొత్తంమీద గతమాసంలో శత్రువునకే నష్టం అధికము. మనవి 14 విమానాలు దాడిలో నాశనమైనవి. ముగ్గురు పైలట్లు బ్రతికారు. మాసాంతాన బర్మాలో వాతావరణం అననుకూలంగా తిరిగింది. వర్షపవన విజృంభణంతో సహజంగా శత్రువుపై ఉగ్రతం తగ్గితీరుతుంది. జపానువాళ్లవి 21 విమానాలు నాశనము చేయబడినవి ఇంకో 21 విమానాలు నాశనమైయుండును. లేదా చెడగొట్టబడియుండును. అయితే వర్షాగమన స్థితి ఇట్లా ఉన్నా సాధ్యమయినంత వరకు శత్రువుకు శాస్తిచేస్తూనే ఉంటాం. అని ఇండియా సర్వీసెసు పబ్లికు రిలేషన్సు వారి ప్రకటన ఒకటి తెలుపుతోంది.

ఫెడరలు కోర్టు న్యాయమూర్తి

న్యూఢిల్లీ, జూన్ 7:—

ఫెడరల్‌కోర్టు క్రొత్త ప్రధాన న్యాయమూర్తి సర్ ఫెడ్రిక్ స్పెన్సర్‌గారు భార్యతోసహా న్యూఢిల్లీకి చేరారు.

స్థానిక వార్తలు

ఉద్యోగుల మార్పులు

మదరాసు, జూన్ 8:—

వి. ఆర్. సుబ్రహ్మణ్యయ్యరుగారు, ఉత్తర ఆర్కాటు జిల్లాబోర్డు ఇంజనీరు పించను గైకొనుటకు ముందు జూను 16 నుండి సెల వొసంగబడిరి. వారి స్థానే యస్. పి. సుందరరాజిళ్లెగారు నియమింపబడిరి.

యస్. కే. బాసు, ఫోర్టు చీఫ్ కన్సర్వేటరువద్ద పెన్షనులు అసిస్టెంటుగ నియమింపబడిరి.

కూరగాయల కరువు

మదరాసులో కూరగాయలు కూడ విరివిగ దొరకుటలేదు. ఏ కూరయు చివరకు దుంప కూరలు గూడ వీశ, అర రూపాయికి తక్కువలేదు. మొన్న ఒక రోజున వంకాయలు వీశ 0-14-0 లకు విక్రయించబడినవి.

మదరాసు విశ్వవిద్యాలయము

మదరాసు విశ్వవిద్యాలయము కార్యాలయములు జూను 14 వ తేదీన కోయంబటూరులో మూసి, 21 వ తేదీన మదరాసులో తెరచెదరు.

గవర్నరు యుద్ధ నిధి

పై నిధికి యీ నాటి వరకు మొత్తము 24386787-0-6 చలాలు వసూలైనవి.

మదరాసు విశ్వవిద్యాలయం

యస్. యల్. బి. యల్. బి. వి. ఎస్. పరీక్షల ఫలితాలు శుక్రవారం 11 వ తేదీని యూనివర్సిటీ భవనమందును అనాటిని దినపత్రికలలోను ప్రకటింపబడును.

యం. యు. సి. మోకీ

పై పంచెములలో ఇంజనీరింగు కాలేజి జట్టు మదరాసు ఏ. ఆర్. పి. జట్టును నిన్న సాయంత్రం 4-2 గోలులతో ఓడించెను.

దేహం కాలినందున స్త్రీల మరణం

శ్రీపెరుంబుదూరు సమీపమున వాలర్పురం నివాసి పాపమ్మ అను 40 ఏండ్ల స్త్రీ దేహం కాలి చికిత్సకై నిన్న ఉదయం జనరలు ఆసుపత్రిలో చేర్చబడెను. ఆమె అక్కడ మధ్యాహ్నం మరణించెను. ఈమెతో సురువప్పనాయుడు, ఆబ్రహాము నాయుడు, జాగమ్మ అనువారుకూడా ఆనాటి ఉదయం వారి యిల్లు తగులబడినపుడు అగ్నిప్రమాదానికి గురైరి. పైనుగ్గురుకూడా ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నారు.

మూశైనివాసి పట్టమ్మాళ్ అను 14 ఏండ్ల బాలిక దేహం కిరసనమంటలవల్ల కాలి చికిత్సకై నిన్న సాయంత్రం జనరలు ఆసుపత్రిలో చేర్చబడెను. ఈ బాలిక తరువాతి ఆసుపత్రిలో మరణించెను.

రాకపోకలు

దిల్లీ సి. యస్. రత్నసభాపతి మొదల్యారు నిన్నరాత్రి కోయంబత్తూరుకు ఏ. మోహన్, సారన్ వి. సి. యస్. గారు ఆరవాళందుకు శ్రీ యస్. యన్. ముజందారుగారు బొంబాయికి వెళ్లిరి.

చెన్నపురి ఆంధ్ర మహిళాసభ ప్రాస్పెక్టసు

చెన్నపురి ఆంధ్రమహిళాసభ మదరాసులో మైలాపూరులో ద్వారకాబృందావనంలో వున్నది. అధ్యక్షులు మీర్జాపురం రాణిగారు, ఉపాధ్యక్షులు రావు రాజ్యలక్ష్మి రాణిగారు, దుర్గాబాయి ఎం. ఏ., బి ఎల్. గారు, కార్యదర్శులు జె. జమునా మాయిగారు, జి. నిర్మలదేవిగారు. ఈసభకు స్థిరమైన భవనం కట్టేందుకు మీర్జాపురం రాణిగారు 16,000 రూపాయలు విరాళంగా యిచ్చారు. ఈసభవారు మైలాపూరులో బజు చెర్చిరోడులో కొన్ని స్థలమును కొన్నారు. అక్కడ భవనమును కట్టించడానికి ఆంధ్రులలో సమర్థులయినవారందరును ధనసహాయమును చేయవలెనని వీరు కోరారు.

కాశీ హిందూవిశ్వవిద్యాలయం ప్రవేశపరీక్షకు చదివే స్త్రీలకు గణితమును (మూఢమాటిక్స్) నిర్బంధముకాదు. డోమెస్టిక్ సైన్సు, సంగీతం మొదలైనవాటిలో దేనినైనా వీరు గణితమునకు బదులుగా తీసుకోవచ్చును. ఈ పరీక్షలో నెగ్గినవారు శాలేతిలలో చేరవచ్చును. ఈపరీక్షకు చదువుకోదలచే యువతులకు ఈసభవారు చదువుచెప్పిస్తారు. దీని వివరాలను వీరు యీ ప్రోస్పెక్టసులో వ్రాశారు. ఈసభలో విద్యాశాఖ చిత్రకళాశాఖ, పరిశ్రమలశాఖ అనే 3 శాఖలు వున్నాయి. దానికి అనుబంధముగా ఒక హోస్టలున్ను, ఒక క్లబ్బున్ను కూడా వున్నాయి. ఈసభలో సభ్యులు గానేవారు మాత్రమే యీ కార్యాలన్నిటిని బహిరంగపరచుట అట్లుంచు.

వివరాలను తెలియగోరువారు యీనినుండి అడ్రెసుకు వ్రాయవలెను.

కార్యదర్శి ఆంధ్రమహిళాసభ ద్వారకాబృందావనం, మైలాపూరు, మదరాసు.

సింధునది నీరు

రావుసంఘంవారి సూచనలు

సింధు దొరతనంవారు అపీలు చేస్తారు

కరాచీ, జూను 7:—

సింధునదిలోని నీటిని సింధు రాష్ట్రంలోని ప్రజలకు సమకూర్చడం విషయంలో రావుసంఘంవారు తమ నివేదికలో చేసిన కొన్ని సూచనలమీద సింధు దొరతనంవారు అపీలుచేస్తారు. నీటిపారుదల విషయంలో ప్రధానుడైన హోముమెంబరు ఎస్. హెచ్. సుజదరుగారిని ప్రత్యేకంగా యీపనినిమిత్తం నియమించారు. కావలసిన అంశములు నన్నిటిని వీరు సమకూరుస్తున్నారు.

మారిస్, ప్లిమత్, డాడ్జికారు యజమానులకు డాడ్జి, ఫార్‌గో ట్రక్కులు, బస్సులను నడుపువారికి మంచితరుణం.

పైబర్లకు అసలైన స్పేర్ పార్టులను, వెంటనే సప్లయి చేయగలము మీకు కావలసిన ప్రామాణుల విస్తు, ఇంజను, కిరియల్ బేరింగు, సూచలు, యీ సంవత్సరంలో చేయబడినది వర్షాకాలదరాలలో తెలుపుకొనగలరు.

అడిసన్ అండ్ కో., లిమిటెడ్. మద్రాసు — బెంగళూరు.

కళాక్షేత్ర

అడయార్, — మద్రాసు.

రుక్మిణీదేవిగారి

స్వంత యజమాయిషీ క్రిందను, సుప్రసిద్ధ ఆర్టిస్టుల తోడ్పాటుతోను నడుపబడుచున్నది.

జూలై 5 తేదీన తెరువబడును

భరతనాట్యం, కథాకాలి, సంగీతం-గాత్రం, వీణ, ఫిడేలు, ఫ్లూటు, మృదంగం వగైరాలు. నాట్యకళ, పెయింటింగ్సు, చేతిపనులు బోధింపబడును. రమణీయకమైన పరిసరాలు - బాలురకు, బాలికలకు ప్రత్యేక హాస్టళ్లు. జనరల్ లేక ఉన్నతపాఠశాల విద్య, బిసెంటు థియొసాఫికల్ స్కూలుతో సంబంధించి బోధింపబడును. పగటివిద్యార్థులకు రాకపోకలసౌకర్యాలు యేర్పాటుచేయబడును. వివరాలకు 4 అ. తపాలాబిళ్లలతో మేనేజరుకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

ప్రకటన

గుంటూరు తాలూకా గొట్టిపాడు

గ్రామంకాపురస్తుడు గుంటుపల్లి వీరయ్యగారికుమారుడు రామయ్య ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, నేనున్నూ నా పైవారుకుమార్లు 1. నాగేశ్వరరావు 2. కోటేశ్వరరావులకు గార్డియన్ గానున్నూ ప్రత్తిబాడుగ్రామకాపురస్తులు గింజుపల్లి వీరయ్యగారి కుమారుడు సూర్యప్రకాశరావుగారికి మాతాలూకుఆస్తి మేనేజిమెంటు చేయుటకు ది 17-9-1942 న జనరల్ పవర్ ఆఫ్ అటర్నిని వ్రాయించి రిజిష్టరు చేయించి యిచ్చినాను. నేను వృద్ధాప్యస్థితిలోయుండి ప్రస్తుతము సుస్తిగాయున్న అవకాశమును పురస్కరించుకొని సదరు సూర్యప్రకాశరావున్నూ, తన సోదరులకు గింజుపల్లి బాపయ్య, త్రిపురారావులున్నూ నాభార్యయున్నూ ఏకమై మా ఆస్తిని నష్టపరచవలెననే ప్రయత్నములో యున్నట్లు తెలియుచున్నది. నేను సదరు ప్రకాశరావుపేర ది 17-9-42 న వ్రాయించి యిచ్చిన జనరల్ పవర్ ఆఫ్ అటర్నిని ది 28-5-1943 న రద్దుపరచుకున్నాను గనుక నా ఆస్తినిసరించి సదరు ప్రకాశరావు ఎట్టి చర్యలు జరిపినను నన్నుగాని మా ఆస్తిగాని బద్ధపరచజాలవని తెలియజేయదమైనది.

గొట్టిపాడు 29-5-43 } ఇట్లు, గుంటుపల్లి రామయ్య.

రితు-దేని

పీ కారణంవల్లనూ నిలిచిపోయిన ఋతుస్రావాన్ని 6 గంటలలో తిరిగి తీసుకొస్తుంది. రూ. 2/- సంతానపరిశోధనం—"ఉదయిని" పరపాయకరమైనది. శాస్త్రబద్ధమైనది రూ. 3/8. తాత్కాలిరోగం రూ. 2/- వి. పి. అ. 11 అధికం. బాబులు ఇంక్యూరో ప్రాయాండి. విదేశాలఅస్త్రమను వి. పి. బ. పంపబడును

Kaviraj S. K. Chakravorty, F.D.S. (M. A.) Sirajgunj, Bengal.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు పెట్టెమొదట చికిత్సనిపెట్టి, శేషపశేలరోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వరములకు:—

రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (పయా) తణుకు, పశ్చిమగోదావరిజిల్లా

"లివరెక్స్"

పిత్తపు కడుపులో పిల్లవాడికి

ఆంధ్రదేశ వార్తలు

చీరాల

జూను 6:— ఈవూరికి డిప్యూటీ తహసీల్దారుగా నియమింపబడిన శ్రీయుత ఇ. కోటిరెడ్డిగారు ఈవూరు వచ్చి పని నూతన పదవి బాధ్యతలు వహించుకొనిరి. (స్వ. వి.)

నిడుబ్రోలు

జూను 6:— శ్రీ తుమ్మల రామయ్య, నాగళ్ల రామకోటయ్య, నాగళ్ల వెంకటకృష్ణయ్యగార్లను అల్లూరు సెంట్రలు జైలునుంచి విడుదల గావించిరి. వీరి స్వగ్రామమును కొవ్వూరు వచ్చిరి. శ్రీ తుమ్మల బసవయ్యగారు (విసయగ్రామ స్థాపకులు) ఆరోగ్యము పొందుచున్నారు. (స్వ. వి.)

నందిగామ

జూను 5:— బుక్కి ఆత్కిమూరు ఫిర్కా యంచలి పెద్దకొత్తపాడు గ్రామములందు పశువులకు "కుమర" రోగము తగిలి నాలా పశువులు చనిపోయినవని దెలియుచున్నది. పశు వైద్య సౌకర్యములు లేవందున ఆ గ్రామ రైతులు మిక్కిలి యిబ్బంది పడుచుండిరి.

స్థానిక పంచాయితీకోర్టు నందు ఒక సభ్యత్వము ఖాళీ అయి యుండును, ఆ స్థానమునకు జనపదిన ఎన్నికలందు శ్రీయుత కొలూరు బుగ్గారెడ్డి గారిని పోటీలేకుండా ఎన్నుకొనిరి.

నరసారావుపేట

జూన్ 8:— జాతీయ ధార్మిక యువజన సంఘ తృతీయ మహాధివేశమున్న అఖిల భారత సమితిన ధార్మికోద్ధారక సంఘ ప్రథమ మహాసభయందున్న గడచిన సోమ మంగళ వారములయందు అతి వైభవముగా జరుపబడెను. శ్రీ గోపరాజు వైకుంఠరావు భాగతులకు టుంబకాశ్రీ, శ్రీ పురం విశ్వేశ్వరశాస్త్రి మొదలగు పండితులు యింగు పాల్గొనిరి.

మొదటిదినమున సభకు ఉపన్యాస చక్రవర్తి శ్రీ ప్రభాకర ఉమామహేశ్వర పండితుల శ్రీ జమ్ములమక మాధవరావు కర్మగారును అధ్యక్షత వహించిరి.

శ్రీ గడియారం ఆదినారాయణశాస్త్రిగారి గృహమున శ్రీ లంకా వెంకటేశ్వరశాస్త్రిగారి అధ్యక్షతమున గడచిన సత్రవారము మొదలు మూడుదినములు శ్రీ హనుమజ్జయంతి వుత్సవములు జరుపబడెను. (స్వ. వి.)

బరంపురం

జూను 6:— గత దినమున శ్రీ పి. వి. నారాయణరావుగారి అధ్యక్షతను మ్యూనిసిపల్ కౌన్సిలు సమావేశము జరిగెను. పట్టణ జన సంఖ్య పెరిగినది కనుక అధికమగుటను 3 వ కానిస్టేబిల్ ఇన్‌స్పెక్టరు యొక్క ఆవశ్యకతను కౌన్సిలు వారు ప్రభుత్వముతో తీర్మానరూపంగా నివేదించుకొని కొత్తను పొందియుండగా, ప్రస్తుతం కొత్తగా నియమించబడ్డ కమిషనరు ఒక కానిస్టేబిల్ ఇన్‌స్పెక్టరును ఆ పని నుండి తొలగించి లైసెన్సు వర్కు లోని తీసుకొనినట్టు వచ్చుటను గూర్చి మీ అభిప్రాయము ఏమిటని శ్రీ మద్దూరి అప్పారావు, ఎమ్. వి. రమణారావుగార్లు ప్రశ్నించగా, దానికి జవాబు యివ్వడానికి తిరస్కరిస్తూ తనవద్ద లేదని, తన పేరునుబట్టి సమాధాన మెరుగదేనని కమిషనరుగారు జవాబు యిచ్చిరి. వాగ్జీతీసుకొని 5 మాసములైనప్పటికి ఫైళ్ళను తెప్పించుకొని సూచకపోవడం కమిషనరు తప్పేనని, మరుసటి మీటింగునాటికైనా జవాబు యివ్వకపోతే యీ కౌన్సిలు సహించదని, కమిషనరు మరుకుగా ఉండడం చాలా అవధరమని తీర్మానంగా రికార్డు చేయబడెను.

ఇటీవల కాలిపోయిన ఇండ్లవారికి తగిన సహాయం చేయుటకు గవర్నమెంటు శాంక్షను కోరుతూ, ఒక సభ కమిటీ యేర్పాటు చేసిరి. (స్వ. వి.)

చిత్తూరులో కలరావ్యాధి

చిత్తూరు, జూన్ 5:—

మునిసిపల్ హెల్తుడిపార్టుమెంటువారు 19వ తేదీ క్రిందటి వ్యాధివిర్యాలనుబట్టి కొలుపడినను వ్యాధివిస్తార మింతవరకు శమించలేదు. ఇనాక్యులేషన్ చేయుటకు చాలినంత వాక్సిన్ లేదని తెలియుచున్నది. కొన్నవెంటనే కొంతస్టాకు సప్లయికాబడినదని తెలియుచున్నది. ఈ విషయమై మునిసిపల్ సంఘపు అత్యవసర సమావేశమున్న మొన్నటి రోజున జరిగినది.

కలరా వ్యాధి నదుపుటకు నగరములో కొలనిన ఏర్పాటులు చేయుటకు ఆ సమావేశంలో తీర్మానింపబడినది. (స్వ. వి.)

నరసరావుపేట

నంద్యాల, జూన్ 5:—

నంద్యాల పట్టణ ఫిరంగిమహోత్సవారి యువజనసంఘమున శ్రీ విజయక్ దాదోదరి నాయక్‌గారి ఉత్సవదినోత్సవము కొత్తగా రోజున యిటీ ఇరుపబడెను. శ్రీ వాల్మీకి రామచంద్రయ్యగారు అధ్యక్షత వహించిరి. శ్రీ రాయసం శేషగిరిరావు, నేపాల నరసప్పయ్య మున్నగువారు శ్రీ సావర్కార్‌గారి జీవితచరిత్రను గూర్చి ఉపన్యసించిరి. (స్వ. వి.)

పొగాకు చట్టం - పనివారల కష్టాలు

మారుమంది పనినుండి తొలగింపబడిరి

గూ. గో. జిల్లా కలెక్టరువద్దకు రాయబారము

కాకినాడ, జూను 6:—

ఉత్తరాంధ్రము నందు కాకినాడ త్రేడ్స్ యూనియను కౌన్సిలు, పొగాకు వర్కర్స్ యూనియను తరపున పొగాకు పనివారల కష్టాలు తెలియ జేసే నిమిత్తము శ్రీ పట్టి కృష్ణారావుగారు మరి కొందరు కలిసికొన్నారు నోబారి జిల్లాకలెక్టరుగారివద్దకు రాయబారము వెళ్లిరి. నలుగురు కంటే ఎక్కువ మంది ఒక దుకాణములో పనిచేయరాదనే కారణము చొప్పున 100 మంది పొగాకు పనివారలను వృత్తినుండి అధికారుల వొత్తిడి వలన దుకాణదారులు తొలగించిరని రాయబారమువారు కలెక్టరుకు చెప్పిరి. పొగాకు చట్టము సవరణ చేయవలసినదిగా ప్రభుత్వమువారికి సిఫార్సుచేసి, సదరు చట్టమువలన పొగాకు పనివారల కెట్టి యిబ్బంది లేకుండా చేయుచవలసినదిగా రాయబారము వారు కలెక్టరుగారిని కోరిరి.

కలెక్టరుగారంతయు శ్రద్ధగావిని, తాము చేయుకలిగినది చేసెదమని పొగాకు పనివారలకు వాగ్దానము చేసిరి. (స్వ. వి.)

కృష్ణాజిల్లా ఆయుర్వేద వైద్యమండలి

కార్యవర్గపు ఎన్నికలు

బెజవాడ, జూను 4:—

ఈనెల 3 వ తేదీని బెజవాడలో శ్రీ మృత్యుంజయ ఫార్మసీలో కృష్ణాజిల్లా ఆయుర్వేద వైద్యమండలి సమావేశము జరిగెను. నూతన సంవత్సరమునకు ఈ దిగువ వారు కార్యవర్గముగా ఎన్నుకొనబడినారు.

అధ్యక్షులు: శ్రీమాన్ కవిరాజ ప్రతిభాశ్రయుంకర కృష్ణమాచార్యులుగారు బెజవాడ.

ఉపాధ్యక్షులు:- శ్రీ మూర్కొమల వెంకటలక్ష్మీశాస్త్రి గారు, తేలప్రోలు.

ప్రధాన కార్యదర్శి:- శ్రీ గోనెళ్ల వెంకటేశ్వర్లుగారు బెజవాడ.

సహాయ కార్యదర్శి:— పుప్పలూరి మాధవరావుగారు, పైడిరవపట్నం

కోశాధిపతి శ్రీ గూడూరు నియ్యన్నగారు బెజవాడ.

యీ క్రిందివారిని ఆంధ్రవైద్యమండలి స్థాయిసమితి సభ్యులుగా ఎన్నుకొనిరి.

1. శ్రీ గోనెళ్ల వెంకటేశ్వర్లుగారు, 2. శ్రీ కంభం మెట్టు విష్ణువర్ధనరావుగారు, 3. శ్రీ మూర్కొమల వెంకటలక్ష్మీశాస్త్రిగారు, తేలప్రోలు, 4. శ్రీ పుప్పలూరి మాధవరావుగారు పైడిరవపట్నం. (బ. వి.)

విశాఖపట్నము నకు మరియొక క్రొత్త జిల్లా ఆరోగ్యశాఖాధికారి

విశాఖపట్నం, జూను 4:—

పబ్లిక్ హెల్తువిభాగములకు గాను విశాఖపట్నంజిల్లా రెండు భాగములుగ విభజింపబడిన సంగతి పత్రికాముఖమున పాఠకులకు విదితమే. ఈ కారణమున యిప్పుడున్న జిల్లా ఆరోగ్యశాఖాధికారికాక అదనంగా మరియొక జిల్లా ఆరోగ్యశాఖాధికారిగా వెంగళ్పట్టు మునిసిపల్ హెల్తాఫీసరుగానుండిన శ్రీయస్. వి. గోపాలనాయుడుగారు నియమింపబడిరి. ఉత్తరభాగమునకు శ్రీకాకుళం ముఖ్యకార్యాలయ స్థలముగ నుండును. కాన వీరు అచ్చటనే యుందురు. (స్వ. వి.)

నత్తైనపల్లి తాలూకా యువజన సంఘ సభ

నత్తైనపల్లి తాలూకా యువజనసంఘ ప్రతినిధుల మహాసభ ఈ నెల 10, 11 తేదులలో పెద్దకూరపాడులో జరుగును. ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనను తొలగించుటకు, ఆహారసమస్యను పరిష్కరించుటకు యువజనుల శారీరక, మానసిక, రాజకీయాభివృద్ధిని పెంపొందించుటకు, యువజనుల కర్తవ్యాన్ని నిర్ణయించుటకు నూతన కార్యక్రమాన్ని ఎన్నుకొని గ్రామయువజన సంఘాలను పరిపుష్టిగల కార్యక్రమ మిచ్చి పనిచేయుటకు పై మహాసభ ఉద్దేశం. వైజ్ఞానిక ప్రదర్శనం కూడా జరుగును, అని కార్యదర్శి తెలుపుచున్నారు.

పొన్నూరు ప్రాంతాన కలరా

పొన్నూరు, జూను 4:—

యీ సమీపమున గల పల్లూరు, కాకుమాను గ్రామములలో కలరావ్యాధి 13 మందికి తగిలి 6 గురు చనిపోయిరి. పొన్నూరు హెల్తు డిపార్టుమెంటువారు తగుచర్య తీసుకొనుచున్నట్లు చెప్పిరి. (స్వ. వి.)

శ్రీ శ్రీ భాగవతుల సోమయాజులుగారు

కొల్లూరు, జూను 5:—

ఈరోజు రాత్రి కొల్లూరు గ్రామ ప్రముఖులు ప్రస్తుతము పెపల్లెలో తోలేటి ఘంటసాలరావుగారి ఆధ్వర్యమున శ్రీ భాగవతుల సోమయాజులుగారు పరలోకగతులైరి. (బ. వి.)

మదరాసు రేడియో

(9-6-1943 బుధవారం)

మదరాసు 1. 211 మీటర్లు. ఉదయం: 7-30 నం. స్వగతం. 7-40 నం. రికార్డులు. 7-50 నం. తమిళమున వార్తలు. 8-0 నం. రికార్డులు. 8-15 నం. ఆంగ్లమున వార్తలు. 8-30 నం. ఏ. శ్యామల (గాత్రం) 9-0 నం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 నం. ఏ. శ్యామల (గాత్రం) 1-30 నం. ఆంగ్లమున వార్తలు. 1-40 నం. రికార్డులు. 2-0 నం. తమిళమున వార్తలు. 2-5 నం. పాటలు. 2-10 నం. వి. దక్షిణామూర్తి (గాత్రం) 2-30 నం విద్యావిషయములు. 3-0 నం. రికార్డులు. 3-30 నం. ముగింపు.

సాయంకాలం: 4-30 నం. స్త్రీలకార్యక్రమం (ఇంగ్లీషు) 5-0 నం. రికార్డులు 5-30 నం. ఏ. ఐ. ఆర్. విద్యాంసుడు. 5-45 నం. డి. పిచ్చివాడి (నాగస్వరం) 6-15 నం. రికార్డులు. 6-30 నం ఆంగ్లమున వార్తలు. 6-40 నం. వాణిజ్య వార్తలు 6-45 నం యంత్రసమ్మేళనం. 7-0 నం యుద్ధగతి. 7-10 నం. వి. దక్షిణామూర్తి (గాత్రం) 7-35 నం. తమిళమున వార్తలు. 7-45 నం. సంగీతం. 8-0 నం. డి. పిచ్చివాడి (నాగస్వరం) 8-10 నం. అమెరికనుల అభిప్రాయం. 8-45 నం. విభ్రమోర్వశీయం. 9-15 నం. స్థానిక ప్రకటనలు. 9-20 నం. ఆంగ్లమున వార్తలు. 9-30 నం. బి. బి. సి. వార్తలు. 10-0 నం. నుండి 10-30 నం. వరకు మదరాసు 2 లో ఒలె. 10-30 నం. ముగింపు.

మదరాసు 2. 48 78; 41-27 మీటర్లు ఉదయం: 7-30 నం. నుండి 7-40 నం. వరకు మదరాసు 1 లో వలె. 7-40 నం. తెలుగులో వార్తలు. 7-50 నం. రికార్డులు. 8-0 నుండి 9 నం. వరకు మదరాసు 1 లో వలె 9-0 నం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 నం. నుండి 2 నం. వరకు మదరాసు 1 లో వలె. 2-0 నం. పాటలు. 2 5 నం. తెలుగులో వార్తలు. 2-10 నం. నుండి 2-30 నం. వరకు మదరాసు 1 లో వలె. 3-30 నం. ముగింపు.

సాయంత్రం: 4-30 నం. నుండి 5-30 నం వరకు మదరాసు 1 లో వలె. 5-30 నం. గానలహరి. 5-45 నం. నుండి 6 15 నం. వరకు మదరాసులో 1 లో వలె. 6-15 నం ఉత్సవాలంలో వార్తలు. 6-22 నం. కన్నడమున వార్తలు. 6-30 నం నుండి 7-0 నం. వరకు మదరాసు 1 లో వలె. 7-0 నం. వి. దక్షిణామూర్తి (గాత్రం) 7-10 నం గ్రామీణులకై ప్రసారం. (తెలుగు 7-45 నం. నుండి 9-20 నం. వరకు మదరాసు 1 లో వలె. 9-20 నం. రికార్డులు. 0-0 నం. సైన్యానికి ప్రసారం. 10-30 నం. ముగింపు.

కృష్ణాజిల్లా చేనేతపారిశ్రామిక సంఘం

నిడుబ్రోలు, జూను 6:—

చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికులసంఘ సాధారణ కార్యదర్శిగారైన శ్రీ ప్రగడ కోటయ్యగారు గతవారం కృష్ణాజిల్లా సందర్శనార్థం పర్యటించుచు, ఘంటశాల, రాయవరం, కాజమొదలైన చేనేత కేంద్రముల చేనేత పారిశ్రామికుల కృష్ణాజిల్లా ప్రథమ మహాజనసభను జరుపుటకు పూనుకొన్నారు. ఈ నెలాఖరులో ఘంటశాలలో సదరు సభ జరుపబడును నని తెలియుచున్నది. (స్వ. వి.)

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, జూన్ 7:—

జపాను పట్టుపరలె కనబడునూలు (5 పౌనుల కట్ట) రు. అ. పై.

64/2 నిప్పాన్ చలవరకం	49-0-0
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట) 150 (నీ)	స్టాకులేదు
(150 నెం. 1) డోతి	,,
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు)	
జపాను రెయాన్ నూలు	స్టాకులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	28-0-0
40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదరంగు	19-8-0
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	34-4-0
80 నెం (5 పౌనులు)	52-0-0
(కోయంబత్తూరు మిల్లునూలు)	
మదరాసు ధరలు	
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)	స్టాకులేదు
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	25-8-0
40 నెం రంగనిలాస్ (10 పౌ)	స్టాకులేదు
40 నెం కామధేను (10 పౌను)	37-8-0
40 నెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)	85-0-0
60 నెం కొత్తారి	84-0-0
60 నెం ఇతర రకాలు (5 పౌ)	30-8-0
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	32-12-0
80 నెం. పయనీరు (5 పౌనులు)	స్టాకులేదు
80 నెం.	57 0.0
100 నెం. పయనీరు ,,	స్టాకులేదు
,, ,, ఇతర రకాలు	,,
28 నెం (10 పౌ)	స్టాకులేదు
30 నెం ,,	33-0-0
32 నెం ,,	34-0-0

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూన్ 8:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషీనాడ్రస్సు	ఆఫీసురకం	
,, ,, ,,	89-0-0	90-0-0

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం స్టాకులేదు

ఎక్సుపెల్లర్	183-0-0	184-0-0

టెంకాయనూనె 88 పౌనులు గల

డబ్బా 1-కి	17-0-9	17-4-9

ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు బరీ ఇంగ్లీషు కాండి 500 పౌ

నుండి గలది 1-వరకం	220-0-0

చక్కెర

కాకినాడ	42-9-8	44-15-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూన్ 8 —		1-0 నం.
పవరను 1-కి	(బోరు ధర)	59-8-0
పవరను 1-కి	(చిల్లర ధర)	59-12-0
పెట్లా బంగారు	(తులం)	84-0-0
గోల్డు మూసా తులము 1-కి		83-0-0
సీమవెండి తులము 100-కి (రేటి)		125-4-0
వెండి తులం	1-కి	1-4 6

లోహపు మార్కెటు

మదరాసు, జూన్ 8:—

ఇనుముకమ్మిచీలలు 1 "నుండి 2" పొను 18 రూ 2-4-0, డిటో 3 "నుండి 6 పొను 18 రూ 1-12-0.

ఇనుముపట్టం చీలలు 20, 5-8-0 18, 16 బి. డబ్ల్యూ. జి. పొను 1 కి రూ 5-8-0.

ఇనుము కొయ్య మర్లచీలలు పిలింగు 1 కి రూ 6-0-0.

చేతిపంపులు నెం. 2. రూ 28-0-0

గొట్టమూతులపంపులు 1¼" 1½" రూ 12-0-0

కొళాయిల ఇత్తడిమూతులు ½" రూ 2-8-0 ¾" రూ 3-8-0.

ఉక్కు చదరపు రేకులు హుండ్రెడ్ వెయిటు రూ 80.

ఎం. ఎస్. రౌండు రేకులు ¼" రూ 55 3/8" రూ 45. ½" రూ 40.

ఉక్కు రేకులు 4" × 2" × 2" 13 రేకుల కట్ట రూ 50 నుండి 65.

మలాముతీగెలు 26 బి. 100 డబ్ల్యు. జి. 24 బి. 80 డబ్ల్యు. జి. 22 బి. డబ్ల్యు. జి రూ 80.

మలాముతీగెలు 16 నుండి 20 బి. డబ్ల్యు. జి. హుండ్రెడ్ వెయిటు రూ 350 నుండి 480.

యం. యస్. అడ్డగదీయబడు మరలు ½" 3/8" ½" రూ 3. రూ 1. రూ 1.

ఇత్తడి గుండ్రనికడ్డీలు ¼" నుండి 1" రూ 4-0-0 యల్. బి.

గుండ్రని రాగికడ్డీలు ¼" నుండి 1" పొను 1 కి రూ 5-0-0.

తీగెలు 3/16" నుండి ½" రూ 180 నుండి 160.

విదేశధరలు

లండను వెండి బంగారు

	కడపటి ధర	తేటిధర
లండను, జూన్ 7:—		
ఇండి వోజరు	28-1/2	28-1/2
వాయిదా	28-1/2	28-1/2
లండను బార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండన్ సత్తుదేశులు

	కడపటి ధర	తేటిధర
లండను, జూన్ 7:—		
ఇంగ్లీషు సత్తుదేశులు (ఇంగాట్సు)		
,, ,, పౌ	261½	261½
నులాంచేసిన డోరియా దేశులు (యస్. ఒ. బి. బొంబాయి) పౌ	25½	25½

లండను మార్కరకము

లండను, జూన్ 7:—		
తంతెమీద	కడపటి ధర	తేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.08½	4.08½
,, మాడ్రిడ్	40.8	40.8
,, మాంట్రియల్	4.48/4.47	4.48/4.47
,, బరక్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కొ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

లండను ధాన్యాలు

లండను, జూన్ 7:—		
జనుకటిధర	కడపటిధర	తేటిధర
అవిశెగింజలు టన్ను 1-కి	జూన్-జూలై	
,, ,,	22-10-0	22-10-0
అవిశెగింజలు బొంబాయి (లండన్)		
,, ,, నామకం పౌ	38-5-0	38-5-0
అవిశెగింజలు కలకత్తా టన్ను 1-కి		
,, ,,	32-10-0	32-10-0
పసుపుగింజలు ,,	33-0-0	33-0-0
ఆముదపు గింజలు		
,, బొంబాయి	39-10-0	39-10-0
,, కలకత్తా	39-10-0	39-10-0
కోరమాండలు వేరుసెనగపప్పు		
మరకో ఒలిచింది టన్ను 1-కి		
పశ్చిమ కోస్తాసరకు పౌ	42-0-0	42-0-0
తూర్పుకోస్తాసరకు పౌ	41-10-0	41-10-0

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

మెకన్సిక్ మేనేజరు, మద్రాసు. "నేను యీ కంపెనీ వైద్యశాలకు వెళ్లి పిరికి లభించిన వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" హకీమ్ ఎం. ఏ. రజిక్ కరాచి. "అనేక వ్యాధిగ్రస్థులు ఈ మందును ఉపయోగించుటచే గుణము గలిగినది" వైద్యపండిత ఎ. డి. శర్మ పాటీషరిన్. "దీనికి సరియైనమందు లోకములో వేరేలేదు." "హకీమ్ ఎ. ఎచ్. ఖాన్ జమాలిగిర్ బాద్" అశ్చర్యము గలిగించు గుణము ఈమందులో యున్నది.

నేను షేటిన్ డాక్టరుగారు, ఆంగ్లేయవైద్యుడైనగాను, వెదురువేళలనే రాత్రులయందు యింద్రియ స్కలనమై శుక్రపుష్పస్వప్నములవలన పోగొట్టుకొనుస్థితికి వచ్చితిని. రహస్యముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియు గుణములేకపోయెను అదృష్టవశాత్తుగ పెషావరులో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది నేను అతనికి నా దేహస్థితి పూర్తిగా, వివరముగా తెలిపితిని ఆ మహాత్ముడు నాయందు కనికరించి, నేనింగుటకు ఒక మందును, పైపూతకు ఒక మందును ఉపయోగపడే పద్ధతిని చెప్పి నేను అట్లేచేసి ఉపయోగించులకు పెండ్లు పెట్టితిని

7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగినది. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు సేవించితిని దినమునకు 4 శేరులపాలు తీర్థము చేసుకొనశక్తి కలిగెను. కండ్లలో ప్రకాశమును సుఖమునందు హర్షము గలిగెను బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలుకొరకు నే నీ వ్రాతలను వ్రాసేస్తాను పుంసత్వమును గోలుపోయి, వేలకొలది రూపాయలు ఖర్చుచేసి, గుణముపొందనివారి దేహమందును సేవించిన తప్పక గుణము గలుగును దీనిధర చాల తక్కువ. విదేశీయ ఆర్డరులతో అడ్వాన్సు పంపవలెను. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

ప్రశంసాలేఖ

కర్నూలి ఖాన్. భార్యా ఎ. ఎం. ఎస్. రాజాఘాట్, (అస్సాం)

యిట్లు వ్రాసారు — సంసారసుఖం అనుభవింపలేని వారికి నేను దీనిని శిఫార్సు చేయుచున్నాను. ఈ ఔషధాలు మానవ శరీరంమీద చక్కగా పనిచేయును. నేను యెన్నో విధాల ఔషధాలు వాడినాను. కాని ప్రయోజనం లేకపోయింది. నా కసలు ఇండియాలో తయారు చేయబడిన ఔషధాలపై నమ్మకమే లేదు. కానీ ఈ మందులు మాత్రం నమ్మకం పుట్టించినవి.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/8/-
పై పూతకు ఉపయోగించు తైలము రు. 4/-

వివరములకు, Manager,

DARUL-SHAFA GOLIAN (REGD) A P. M. BATALA, N. W. R. PUNJAB.

దరుల్ - షాఫా గాలియన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

బొంబాయి షేర్ మార్కెటు

బొంబాయి, జూన్ 7 —

గవర్నమెంటు సెక్యూరిటీలు

2¾%	1948-52	99-2-0
3%	1949-52	100-7-0
3%	1951-54	99-14-0
3%	1963-65	95-8-0
3½%	జి. పి.	94-0-0
3½%	1947-50	103-14-0
4%	1948	100-8-0
4%	1960-70	110-7-0
4½%	1955-60	114-2-0
5%	1945-55	107-5-0
5%	1946 డిఫెన్సు బుర్రం	102-14-0

బ్యాంకులు

సెంట్రల్	65-8-0
ఇంపీరియల్ పూర్తిగా చెల్లింపబడ్డవి	1767-8-0
డిటో కొంతభాగం చెల్లింపబడ్డవి	447 8-0
ఇండియా	174-0-0
రిజర్వు	116-8-0

లెక్కు మైల్సు మిల్లులు

అహ్మదాబాదు అహ్మదాబాద్	547-8-0
బొంబాయి డయ్యింగ్	1945-12 0
సెంట్రల్ ఇండియా	486-0-0
సెంచురి	816-0-0
కాలాబాలాంత్సు	246-0-0
గోకక్	848-0-0
ఇండియన్ బ్లీచింగ్	228-0-0
కోహినూరు	823-0-0
మోనిక్సు	772-8-0
సోలాపూరు	9160-0-0
సింప్లెక్సు	311-0 0
స్వదేశి	534-0-0
విష్ణు	2540-0-0

మిశ్రమములు

ఆల్కాక్	900-0-0
ఛటాపూరు చక్కెర	231-0-0
బొంబాయి బర్మా (పాతది)	845-0-0
డిటో (కొత్తది)	118-12-0
బొంబాయి స్టీమ్	520-0-0
బొంబాయి ట్రామ్	155-0-0
బ్రిటిషు పెట్రోలం	2-5-6
కెండియా స్టీమ్	82-6 0
కిరాజపూర్	63-0-0
ఆంధ్రవ్యాలీ	1840-0-0
తాతాపవర్	1785-0-0
తాతాహెచ్.	191-0-0
తాతాస్టీల్ డిఫర్డు	2027-8-0
టిటో ఆర్డినరి	405-8-0
ట్రేమకస్ ట్రస్టీస్	165-0-0
ఇండియన్ బిరకస్	35-4-0
బర్మాకార్పొరేషను	2-15-0
ఇండియన్ కాపర్	2-7-6

సిమెంటు

అసోసియేటెడు సిమెంటు ,,	222-8-0

ఇన్సూరెన్సు

న్యూ ఇండియా ,,	71 0-0

ప్రిఫరెన్సు

తాతా స్టీల్ మొదటి ప్రిఫరెన్సు	218 8-0
టిటో రెండో ప్రిఫరెన్సు	156 8-0

విద్యచ్ఛక్తి వాటాలు

ఆక్టర్ ఎలెక్ట్రిక్	14-8-0
బొంబాయి సబ్బర్బన్	191-4-0

ది కో-ఆపరేటివ్ ఫైర్ & జనరల్ ఇన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

మద్రాసు.

ప్రెసిడెంటు:

దివాన్‌బహదూర్ ఎం. బొలక్కుంటరంగనాయకులు, C I E.

1. హిందూదేశములో అగ్ని భీమా వ్యాపారమును ప్రత్యేక సహకారత సిద్ధ
2. అగ్ని, భీమా, బందిపోటు, కార్మికపు మ్మెలవల్ల కలుగునష్టము అన్నింటికిని భీమా చేయబడును. ఈ క్లిష్టపరిస్థితులలో తమ ఆస్తులను మా సొసైటీలో భీమాచేసి రక్షణను పొందుడు.
3. సుస్థిరమై ఆర్థికసౌష్ఠవముకలిగి, మద్రాసు కో-ఆపరేటివు సొసైటీ రిజిస్ట్రీకు వారి తనిఖీకి లోబడి అతిసమర్థతతో నిర్వహింపబడుచున్నది.
4. మన రాజధానిలో ప్రసిద్ధికెక్కిన వర్తకాగారప్రముఖులు కలుపుకు పొలకవర్గములో నున్నారు.
5. మద్రాసు ప్రభుత్వ ఉపాంగసంస్థ.

వివరములకు

పి. మన్మథం, B. A, సెక్రెటరీ.

ది కో-ఆపరేటివ్ ఫైర్ & జనరల్ ఇన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

నెం. 379, పైనాబజారు రోడ్డు, మద్రాసు.

టెలిఫోను నెం 4801 టె. బా. నెం 1249

పెట్రోలియం సరకులు

వాడే వారందరకును

విజ్ఞప్తి

ప్రస్తుత సమయంలో అత్యవసరంగా తమకు పెట్రోలియం పట్టడం అవసరమయింది కనుక పెట్రోలియం సంబంధమైన ముఖ్యమైనవి కావలసిన పొదుపరచడములను గురించి చేయుటలో ఒక యుద్ధ కాలంలో ఒక రోజున మించి మరొక రోజున యెక్కువగా కావలసి వచ్చే సందర్భం సరళంగా రూపొందించాలనే ఉద్దేశమైనది

సమీపమున పోయుటకొరకు తగిన తరచుగ అంటే — వేళ్లుల కొన్ను ప్రత్యేకము పారెత్సు—ఇవి కొంతకాలము వినియోగించు పద్ధతులు వీటిని అమలు చేయడానికి ముఖ్యముగా అవసరమైనవి ఉక్కు ఇవి తగ్గు నాడు ఉన్న—కొంత, అంటించు, ఎరింగులు మొదలైన యుద్ధానికు కావాల్సిన తయారు చేయడానికి ప్రధానముగా కావలసివున్నవి ఇందులో మీ సహకారము చాలా అవసరము

పెట్రోలు పట్టులు మున్నగునవి నిన్నటిని మన్నువట్టినంతవరకు వెల్ల గలుగుటంతా అవసరిక్రమముకాకుండా వుంటే బాగుగా వర్తమానేయుచున్నారు—పెట్రోలియం సరకులు వాడే వారందరకు బర్మా-షెల్ ముఖ్యంగా కోరుచున్నది

కాళీలను అతిశీఘ్రముగా వాపసుచేయండి

బర్మా - షెల్ ప్రొడక్ట్స్

అజీర్ణాన్నిపారద్రోలండి!

పిల్లలు, యువతీ యువకులు పాలపొడి, ఓట్స్ వగైరాలతోను, మాంసాలు తిన్నప్పుడు కలిగే అజీర్ణాలు పోగొట్టుటకు 'Bisurated Magnesia' బిళ్లలను లేక పొడి దొరుకును. ప్రయాణంలోను పిల్లలకు, ప్రయాణీకులు మగ్నీషియా Bisurated Magnesia' ను వాడుదురు, సిఫార్సు చేయుదురు.
బిళ్లలుగాని, పొడిగాని, కడుపు అలజడివల్లను, పైత్యంలోను కొరకుడు.

బైసురేటెడ్ మెగ్నీషియా

S. I. 3

కుష్ఠు, బొల్లి వగైరా
చేమామచ్చలు, సెగ, మంటయిన్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

బహిష్టు—ఏకారణంవల్లనైనా బహిష్టులు కలిగిరాకపోయినచో నివారణకొరకు 'కుమారి' (రిజిస్టర్డు) వ్యాధులకు, జననేంద్రియాలకు, శుభ్రపరచుటకును వాడుడు. వివరములకొరకు కరపత్రము వ్రాయండి. రూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M. A.) Tollygunge, Calcutta Stockists:-HARRY & SON, 93, China Bazar Road, Madras.

సిఫిలినో
ఎటువంటి మహావ్యాధికైనను తప్పక పని చేయును. అది చెడుకొద్దాన్ని క్రమపరచి క్రొత్త నెత్తురుపట్టించును. ఖరీదు రు. 2-4-0 వి. పి. 0-12 0.

విగోరాల్
కోల్పోయిన జీవశక్తి, జ్ఞాపకశక్తి, బలాన్ని చేకూరుస్తుంది. ఇంద్రియ స్కూలతనాన్ని నిలిపివేస్తుంది. ఖరీదు రు. 2-10 0 వి. పి. అడ్రాలు 12.
HIMALAYAN RESEARCH LABORATORY, SIRAJGUNJ - BENGAL.

రూ. 1,000 లు పందెం
అద్భుతమైన పరిశోధన
మాజిక్ ఉంగరం
మాజిక్, కనికట్టువిద్యలూలంగా తయారు చేయబడిన యీ ఉంగరం అద్భుతమైన కార్యాలను చేస్తుంది. అపాయం, రోగం నుండి కాపాడుతుంది. దుష్టగ్రహ లేమి పని చేయలేవు. ప్రణయం, వ్యాజ్యాలు, సేవలలో జయంపొంది, మితిలేనిధనం ఆర్జించగలుగుతారు. వేలేల ఈ ఉంగరం మీకు అంగరక్షు. వెల రు 1-15-0 లు పోస్టేజి వేరు గుర్తించేవని ఋజువు చేస్తే వెల వాపసు. 2 (2-80)
SHRI RATNAGIRI SWAMI, P.B. No.282, (A.P.M.) LAHORE

WHITE HORSE
PERFUMED BATH POWDER
నిత్యస్నానానికి
TRADE MARK REGISTERED
INDO COMMERCIAL SYNDICATE VIZIANAGARAM

స్త్రీలకు ఆరోగ్యమును సౌఖ్యజీవనమును
ముట్టు నొప్పి, క్రమము తప్పి బహిష్టు అగుట, తెలుపు, ఎరుపు, హిస్టీరియా నివారణ అగుటకు
శాంతిఅనోస్
శాంతిఔషధాలయం, తణుకు పో॥ గో॥ జిల్లా.
సోల్ ఏజంట్సు: శ్రీ కృష్ణా జనరల్ స్టోర్సు, తణుకు.

మదరాసులో బియ్యంకరువు

అన్ని పేటలలోను ప్రజల అవస్థలు

అధికారుల సమాధానాలు

మదరాసు, జూన్ 8:—

మదరాసు నగరంలో బియ్యంకరవు ఈ నెల ప్రారంభంనుండి కొద్దో గొప్పో ఉంటూనేవుంది. ప్రభుత్వంవారు ఏర్పాటుచేసిన చవుకరుకాణాలలో 30 లో డివానికి కొన్ని గంటలసేపే యూపాయిలోపు విలువగల పచ్చి బియ్యం అమ్ముచున్నారు. ఇతర బియ్యం దుకాణాలలోను, ట్రిప్లికేన పోర్సులోను బియ్యం లేవని తెలుపు బోర్డులుకూడ తగిలియున్నవి. కడు దూరంలనుండి వచ్చినవారు, నిలచి నిలచి విసిగి బియ్యంలేక ఖాళీచేతులతో, గంపలతో ఉసూరుమనుచు యింటికిపోవుచున్నారు. ఏ డిపోవద్ద చూచినా యిదే దృశ్యం. నేటినుండి ట్రిప్లికేన స్టోర్సులో ఉప్పుడు బియ్యం ప్రతి ఒకరికి యూపాయిలోపు నిర్ణీత పరిమాణములందు విక్రయించుచున్నారు. కూలిజనం కొనుక్కునేటట్లు పచ్చిబియ్యమును, సమస్తజనం కొనేటట్లు (ట్రిప్లికేన్) ఉప్పుడుబియ్యం విక్రయించడం జరుగుచున్నది. వాటి కలతలుపడక రెండు తరగతులవారు జబ్బులుపడుచున్నట్లు ఫిర్యాదులు చేయుచున్నారు.

అధికారుల సమాధానాలు

అధికారులు మాత్రము వారి ఉపన్యాసాలలోను, ప్రతిదినము పోయి సంప్రదించినప్పుడు, బియ్యము సప్లయి ఏమి తగ్గలేదనియు, ప్రతి దినము బయట పూర్ల నుండి వస్తున్నాయనియు, వాటిని కొనారుకూకాణాలకు సోమవారము ఉదయము సప్లయి చేయుచున్నామనియు, అని త్వరగా తమ కిష్టులయినవారికి డబ్బున్నవారికి అమ్మేసి, నాలుగు రోజులు కాగానే బియ్యములేదని దుకాణదారులంటున్నారనియు; కొనేవారు గూడ అధికముగా కొని దాచుకొంటున్నారనియు అంటూ వున్నారు. కాని వూరులో పరిస్థితులు చూస్తే అట్లా జరుగుచున్నట్లు తోచదు. కొనుక్కొని బాగుకోగలిగిన శ్రీమంత గుమాస్తాలు, పెద్ద ఉద్యోగులే కక్కుర్తిగు ఎటువంటి బియ్యము దొరకక గోధుమలతో, యింకదేనితోనో కొన్ని పూటలు గడిపి, చివరకి వారే ఉప్పుడు బియ్యము కొనవలసివచ్చింది. కూలి జనంకి నవుగరుకాణాలలో లభిస్తున్న కొద్దిపాటి బియ్యము ఎటుపు నలుపు తెలుపు అన్ని రకాలు కలిసిన పచ్చిబియ్యము అనుటచే వారి ఆకలికి సరిపోక మిర్రపెట్టుకుంటున్నారు.

ఇక ముందు యిటువంటి విక్కట్టు తొలగించుటకు గాను, మధ్య తరగతి ప్రజకు రూ 5 వంపున అమ్మే టటువంటి దుకాణాలను కొన్ని టిని పేరు చేసియు, కాపు జనము కొనే దుకాణాలు పేరు చేసియు, ఒక ప్రాంతమువారు యింకో ప్రాంతానికి పోయి కొనుక్కొనేందుకు, వీలులేకుండాను, ఏర్పాటులు చేయుచున్నట్లు కలక్టరు భాస్కరరావు గారుయు గారు తెల్పుచున్నారు.

సరకు అవసరము లేకుండా పలు దుకాణాలకు పోయి కొనిదాచుకుంటున్నారని వీళన్న మాట నిజమయితే, ప్రాంతీయ విక్రయ నిర్ణయము దానికి విరుగుడు కాగలదు. కలెక్టరుగారు పై జిల్లాల నుండి తెప్పించిన వలచిన వేలకొలది ఉన్నల బియ్యము ఊరూరులో దిగినపుడు, ఆయా యేర్పాటు వలన అందరికి సరుపాయము గానుండ గలదని ఎంచబడుచున్నది.

బెంగాలులో బియ్యపు చిక్కులు

నివారణకు బెంగాల్ ఒరిస్సా ఒడంబడిక

బెంగాలు మంత్రి ఆశలు

కలకత్తా, జూన్ 7:—

ఆహారసమస్య విషయమై చర్చించుటకు ఒరిస్సా వెళ్లి తిరిగివచ్చిన బెంగాల్ సివిల్ సప్లయిశాఖామంత్రి హెచ్. ఎస్. సుహ్రావర్దీ గారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

నేను నీహారు, ఒరిస్సారాష్ట్రీయులు వెళ్లి చర్చించుటవల్ల సంతృప్తికరములగు ఫలితములు లభించినవి. ఇకముందు తమకు సరుకు కావలెనని కోరకుండుటకును, బెంగాలులోనికి వచ్చు ధాన్యమును ఆపుగింపకుండుటకును రెండు రాష్ట్రీయులు అంగీకరించినవి. బెంగాలుకై ఉద్దేశింపబడిన ధాన్యమును యిచ్చివరలో ఆ రాష్ట్రీయులవారు స్వోపయోగమునకై పుచ్చుకొనియుండిరి. ఈ కేసులను విచారించుకునుగూడ రెండు ప్రభుత్వముల ఆహారసరఫరాశాఖ ఉద్యోగులు అంగీకరించిరి. ఆక్షేపణలగల వర్తకులు వారికి తెలుపుకొనవచ్చును. ఇకముందు తమకు సరుకు కావలెనని కోరకుండుటకు రెండు ప్రభుత్వముల వారు అంగీకరించుటచే వర్తకులు అన్నట ధాన్యమును కొని నిరాటంకముగా బెంగాలు లోనికి తీసికొనిరావచ్చును. అసాముగూడ స్వేచ్ఛా వాణిజ్యమును కంగీకరించినది. ఇంగువలన బెంగాలులో మాత్రమే గాక యితర రాష్ట్రీయులలోగూడ ధరలు తగ్గునని ఆశింపబడుచున్నది.

బెంగాలు ప్రజలకు విజ్ఞప్తి

బెంగాలులో ఆహారసమస్యను పరిష్కరించుటకై బెంగాలు ప్రభుత్వమువారు ఒక స్కీము తయారుచేసి, దానిని నేటినుండియు అమలుపరుచుచున్నారు. ఈ స్కీము సజావుగా కొనసాగించుటకు ప్రజలందరు తోడ్పడవలెనని సివిల్ సప్లయిశాఖ మంత్రి హెచ్. ఎస్. సుహ్రావర్దీ గారు విజ్ఞప్తి గావించుచున్నారు. సరసమైన ధరలకు ఆహారపదార్థము లందజేయుటకు ప్రభుత్వమువారు చేయుచున్న ప్రయత్నములలో జనధికార సంస్థల తోడ్పాటు సంపూర్ణముగా గైకొనబడుచుండెననియు, స్కీము జయప్రదమవుటకు వీరలకు నాలా లాభిస్తుందనియు ఆయన చెప్పుచున్నారు.

రాష్ట్రపరిశ్రమకు ప్రోత్సాహము

షిల్లాంగ్, జూన్ 5:—

షిల్లాంగ్ పట్టణములో రేడియోను ప్రారంభింపనున్నదని కనుగొనుటకు షిల్లాంగ్ డిప్యూటీకమిషనరు వివారణ జరుపుచున్నాడు.

కొన్ని ప్రాంతములలో నూలువడుకుటను ప్రోత్సహించుటకై జాతీయ యుద్ధరంగము వారు సుబ్బాలోయలో విచారణ గావించుచున్నారు. బట్టలసమస్య పరిష్కారమగుటకుగాను రాష్ట్రమందంతటను నూలువడుకుటకు ప్రోత్సహింపవలెనని జాతీయ యుద్ధరంగ ప్రధానాధికారి ప్రొ॥ అబ్దుల్ లెయిస్ గారు ప్రకటనపత్రము జారీచేసియున్నారు.

అశోకపురి అనాథశరణాలయ వార్షికోత్సవము

హోసూరు, జూన్ 6:—

హిందూ సరుకులం, అశోకపురి అనాథ శరణాలయ వార్షికోత్సవము నేడు దివాన్ బహదూర్ కె. ఎస్. రామస్వామిశాస్త్రి గారి అధ్యక్షతన అత్యంతవైభవముగా జరిగెను. వ్యాయామక్రీడలలో నెలకొల్పిన బాలురకు వి, జి. జార్జస్ ఐ. సి. ఎస్. గారు బహుమతులను పంచిపెట్టిరి. మద్రాసు గవర్నరు, సర్ సి. పి, ఎం. ఎస్. ఆణే, ఇండియాప్రభుత్వ ఖండాంతరశాఖ కార్యదర్శి బాబు మెనుగారలనుండి వచ్చిన సందేశములను గురుకులస్థాపనాచార్యులగు డా॥ వరదరాజులునాయుడు గారు చదివిరి.

డా॥ నాయుడుగారు ఉపన్యసించుచు అనాథ శరణాలయ చరిత్రను వివరించి, శరణార్థుల బాలుర పోషణకును, విద్యకును ప్రభుత్వము చేసిన సహాయమునకు కృతజ్ఞత తెలిపిరి.

బాలురు వ్యాయామక్రీడలను, శరణార్థుల నృత్యము, జపానువారి క్రూరత్వమును కన్నుల కగపడునట్లు చేయు నాటకమును ప్రదర్శించిరి.

ఆర్యవైశ్య మహాసభ

సంబ్యాల, జూన్ 5:—

ఆర్యవైశ్య మహాసభవారి కేంద్ర సంఘ సమావేశము యీనెల 20 తే యీపురమున జరుపబడునని యీయ, సభ్యులెల్లరును తప్పక హాజరుకాగోరుచూ సంయుక్త కార్యదర్శి యగు శ్రీయుత కే. అచ్చయ్య శెట్టి గారు ప్రకటించుచున్నారు. (స్వ. వి)

కల్నూరి సుబ్బారావుగారి విడుదల

బెజవాడ, జూన్ 8:—

మదరాసు అసెంబ్లీసభ్యులైన కలూరి సుబ్బారావు గారిని (అనంతపురంలో కాంగ్రెసు ప్రధానకార్యకర్తలలో ఒకరు) మధ్య రాష్ట్రాలలో అమరావతి సెంట్రలుజయిలులో నిర్బంధిస్తే జీవిగ వుంచారు. మదరాసు దొరతనంవారి ఉత్తరువు ప్రకారం సుబ్బారావుగారిని మొన్నటి ఆరు జారాల మేరోలు మీద గోజాని అమరావతీజెయిలు నుంచి వదిలేశారు. వీరు శ్రేయోపురిలో యీరాత్రి బెజవాడ వచ్చారు. వీరి సమాగమము చాలా జబ్బుచేసింది. ఇప్పుడు ఆరోగ్యంగలుగుతూ వుంది. ఈమె హింగోలీపూరులో వున్నారు. సుబ్బారావుగారు హిందుపూరు వెళతారు. అమరావతి జెరపాలలో క్షేమంగా వుంచబడిన ఆంధ్రులందరును ఆరోగ్యంగా వున్నారని సుబ్బారావుగారు చెప్పారు. (స్వ. వి)

మార్సెయిల్సులో జర్మను సోల్జర్లపై దౌర్జన్యం

బర్లిన్, జూన్ 7:—

మార్సెయిల్సు వీధులలో గత శనివారం జర్మను సోల్జర్లపట్ల దౌర్జన్యం చూపబడినని 12 గురికి గాయాలు తగిలెననియు జర్మను రేడియో తెలిపెను.

జిన్నాతో సింధు మంత్రుల సంప్రదింపులు

వివాదాస్పదమగు చట్టముల చర్చ

కరాచీ, జూన్ 7:—

కొంతమంది మహమ్మదీయ మంత్రులు మరల నేడు జిన్నాను కలసికొని మాట్లాడిరి. హిందువులకు ఖాన్ ఆంతరోక్షన కలిగించిన భూమి అన్యాక్రాంత బిల్లు, ఋణ ప్రదాన బిల్లుపై చర్చజరిగినట్లు తెలియుచున్నది. ఇందువిషయమై జిన్నా గారు జోక్యము కలిగించుకొని, నిర్ణయము గావింపవలెనని కోరినట్లు హిందూ ప్రముఖులు కోరినట్లు తెలియుచున్నది. ఈ బిల్లులు ఈనెల సింధుశాసనసభలో చర్చకు వచ్చును.

మంత్రులు లేగు కార్యనిర్వాహకులుగా నుండరాదు

ఈ రెండు రోజులనుండి జరుగుచున్న సంప్రదింపుల మూలకముగా మంత్రులేర్పరు ముస్లిముమీటింగులో అధికారపదవులయందుండి రాదని నిర్ణయింపబడెను. రాష్ట్రీయ ముస్లిం లీగు ఎన్నికలు నిన్న జరుగవలసియుండెను. అధ్యక్షుపదవికి ప్రధాని, రెవెన్యూ మంత్రి పోటీ చేయుదురని యూహింపబడెను. మంత్రి అధ్యక్షులుగా నుండరాదని లీగులో కొందరు తలచిరి. ఎన్నికలు జూన్ 13 వ తేదీకి వాయిదా వేయబడినవి. అధ్యక్షుపదవికి మాజీ ప్రధాని మిరాన్ బుందేలీఖాన్ టాలూన్ గారును, యూసుఫ్ అబ్దుల్లాహారూను గారును పోటీ చేయవచ్చును.

సవర్కరుగారి దేశసేవ

సింధు నాయకుల ప్రశంస

కరాచీ, జూన్ 7:—

హిందూ మహాసభాధ్యక్షులు వి. డి. సవర్కరుగారి 60 వ జన్మదినోత్సవ సందర్భమున ఖరీదీ దీవానాలలో నొప్పసభ జరిగెను. హిందూమంత్రులగు రాయ్ సాహెబు గోకులదాసు, హేమన్ దాసు వాధ్వానీ మున్నగువారు పాల్గొనుచు భారతదేశములో జాతీయతత్త్వ వ్యాపనమునకును హిందూసంఘటనమునకు సవర్కరుగారు చేసినకృషిని వేనోళ్ల ఉద్గాంధించిరి.

రష్యా:

3 నెలలలో 5 వేలజర్మను విమానాల నష్టము

రష్యాలో జర్మను దండయాత్ర మొదలుకొని కారణము

మాస్కో, జూన్ 7:—

రష్యాలో ఇంకను జర్మను లెందుకు ఉద్ధతి చూపలేదని అందరు అడుగుచున్నారు. నేల మీద యుద్ధము మాటు మణిగియున్న మార్చి, ఏప్రిలు, మే నెలలలో రష్యాలో విమాన యుద్ధములవల్ల జర్మనులు కోల్పోయిన విమానముల సంఖ్య 5 వేలు. ఇంతనష్టం కలుగుటవల్ల ఈ వేసవిలో ఇంకను జర్మనులు రష్యాలో విజృంభింపజాలక పోవుటలో ఆశ్చర్యములేదు. విమాన బలాధిక్యత స్థాపించుకొనుటకే ఇంకను రాత్రి పగలు పోరాటములు జరుగుచున్నవి.

నిన్నరాత్రి సోవియటు విమాన సమూహములు ఓరెలు ప్రాంతమున రైల్వే జంక్షను అగు యునేచాపై దాడిచేసి జర్మను రైళ్ళ నశేకమును నాశనము చేసెను. ఒక్కటి తప్పకుండ సోవియటు విమానము లన్నియు తిరిగివచ్చినవి.

నేలమీద యుద్ధము

నిన్న నేలమీద జరిగినయుద్ధము అతి స్వల్పము. మాస్కోరంగమున ఒక జర్మను కాల్బలదళము నెదిరిపోయెను.

యూక్రేను రంగంలో లిసిచాన్స్కు వద్ద డానెట్జుబాటులకు రెండుసార్లు పనిబూనిన శత్రుసేనకు మంచి శాస్తి జరిగినది. రాష్ట్రపుకు పడమర ఉభయపక్షములు దూరము నుండి ఫిరంగులు కాల్చుకొనెను.

లండగొండితనమునకై 100 మంది సస్పెన్షను

తిరువనంతపురము, జూన్ 7:—

తిరువాంకూరు సంస్థానములో తాలూకా, సివిజనల్ ఆఫీసు గుమస్తాలను, పోలీసులు మున్నగువారిని బియ్యము కొనగోలు పరఫరా కార్యములకు నియమించిరి. వీరు మూడునెలలలో ధనికులై తమ పేర, తమ బంధువుల పేర ఆస్తికొనిరి. ఆస్తి తాకట్టు పెట్టించుకొనిరి. ఈ విషయము ప్రభుత్వమువారికి తెలిసెను. బియ్యము, వస్త్రకొనుగోలు పరఫరాలలో వీరు లంచగొండితనము, మున్నగు అక్రమచర్యలవలన ద్రవ్యం సంపాదించిరని కంప్లెయింట్లు వచ్చెను. ఈ కారణముచే 100 మందికిపైగా సస్పెండుచేయబడిరి.

జైనా యుద్ధం:

చుంకింగ్‌లో విమానదాడి హెచ్చరిక

టాంగ్యాంగువద్ద శత్రునష్టము

చుంకింగ్, జూన్ 7:—

చుంకింగ్‌కు ఈశాన్యాన ఉన్న లయాంగ్ పానుపై ఆదివారం మధ్యాహ్నం జపాను విమానాలు దాడి సలిపినవి. మిత్ర విమానాలు పైకిలేచి వీటిని శత్రువిమానాలు ఉన్న బాంబులు నెట్లా నెరుగగ పడకుండ చేసి తోకముడిచినవి. చుంకింగ్‌లో విమానదాడి హెచ్చరికి ఒక గంటసేపు ఆగాడు ఉంది.

హూనేరాష్ట్రంలో పోరాటం

స్టెల్వల్ నివాసి శిబిరాన్నుంచి జెలుకడ్డ ప్రకటన:—

పశ్చిమహూనే రాష్ట్రంలో జైజానేవలసు తోడుగా అమెరికన్ విమానాలు పని చేసెను. అవి యోంతో విమానాశ్రయంపైకి దాడి చేయలేదు. పూచిరద్ద ఒక రైలువంతెన నాశన మొనర్చబడెను. ఇచాంగ్‌కు క్రిందుగ ఒక ఫిరంగిదాడముంచబడెను. మరి విమానాశ్రయముపై బాంబులు వదలబడెను. టాంగ్యాంగువద్ద శత్రువుల బండ్లు 15 నాశన మొనర్చబడెను.

చైనాకు విమానాలు

అమెరికా పంపిన విమానాలు చైనాకు వెడుతూన్నాయని న్యూయార్కు టైమ్సు వాస్తోంది.

పసిఫికుయుద్ధం:

చాయిసూదీవిపై విమానదాడి

కిస్కాదీవి స్థితి

లండను, జూన్ 7:—

ఆదివారంనాడు అమెరికా విమానాలు చాయిసూదీవిపై దాడిచేశాయి. న్యూజార్జియాదీవుల పరూహమున కిది 85 మైళ్ళ దూరాన ఉన్నది. ఈ దీవినిడివి 75 మైళ్లు, వెడల్పు 150 మైళ్లు. ఈ దాడి ఘటితంగా జపాను ఫిరంగిస్థానాలు నాశనమైనాయి, అని అమెరికా నౌకాశాఖ ప్రకటనవల్ల తెలుస్తోంది. పోరాట విమానాలతో సహా అమెరికాబాంబర్లు న్యూజార్జియా దీవిపై నున్న ముండా విమానాశ్రయముపైన జపాను స్థావరాలపై భేదించినవి. మధ్య సాలమను దీవులపై జరిగిన దాడి ఫలితాలు గమనించబడలేదు.

బాయిసూదీవిపైకి ఆనాటి సాయంత్రం దాడినిలిపి శత్రువుపు శిబ్బంగలిగించి భద్రంగా అమెరికా విమానాలు తిరిగి వచ్చినవి.

కిస్కాపై దాడి

కిస్కాపైకి శనివారంనాడు మిత్ర విమానాలు దాడిజేసినవి. శత్రుఓడ్యాలపై బాంబులు వేయబడెను. వాతావరణం అనుకూలంగాలేనందున ఫలితం గోచరంగాలేదు.

అమెరికా బొగ్గుగనుల సమ్మె

చాలావరకు అంతమైనది

సమ్మెలు మేధపునిల్లును వెగ్గించుటకు కాంగ్రెసు త్వర

వాషింగటను, జూన్ 7:—

యాక్టు గారి ఉత్తరువుప్రకారము అమెరికా సంయుక్త రాష్ట్రీయులలో బొగ్గుగనుల సమ్మెలో పాల్గొన్నవారిలో చాలామంది సమ్మెయాని పనిలో చేరిరి.

ఓహియోలో 20 వేలమంది కార్మికులలో అధికసంఖ్యాకులు పనిచేయుచున్నారు. కాని మూడువోల్లు మాత్రము కార్మికులు విరుపు పనులేదు. సమ్మె ఆభరణవరకు మధ్యతరగతిత్వప్రయత్నములకు వీలు లేదనివారు లేబరుబోర్డు చెప్పుట వీరి ఆగ్రహమునకు కారణమైనది.

పిట్సుబర్గులో 30 వేలమంది బొగ్గుగనులలో నూటికి 98 మంది ప్రారంభించిరి.

వాషింగ్టనులో సంభాషణలు

వాషింగ్టనునందు బొగ్గుగనుల యజమానులకును కార్మికులకును సంభాషణలు జరుగుచున్నవి.

బొగ్గుగనుల కార్మికులు జూను 20 వ తేదీవరకు సమ్మె ఆపియుంతురని బొగ్గుగనుల కార్మిక నాయకులు లూయీగారు చెప్పిరి. సమ్మెలు జరపకుండ నిషేధించు బిల్లును ఆలోగా చట్టము చేయుటకు కాంగ్రెసు సభలు త్వరపడుచున్నవి. రెండు సభల సమిష్టి సమావేశములో కలుపై చర్చ త్వరలో ప్రారంభమగును.

అమెరికాలో కొత్త నౌకానిర్మాణం

వాషింగ్టను, జూన్ 7:—

కొత్తగా 3922687400 డాలర్ల మొత్తముతో నౌకలు చిన్నవగలనుండి పెద్ద విమానవాహక నౌకలవరకు 480000 టన్నుల బరువు గలవి త్వరలో నిర్మించుటకు అమెరికను నౌకాశాఖ ఉద్దేశించి యున్నదని అడ్మిరలు కోబ్రేసుగారి వారాళ తెలిపిరి.

500 కోట్ల డాలర్ల మందుసామగ్రి

500 కోట్ల డాలర్ల విలువగల మందుసామగ్రి ఏప్రిలులో తయారైనదని యుద్ధసామగ్రి ఉత్పత్తిబోర్డు అధ్యక్షుడు డి. నెల్సన్ గారు తెలియజేసిరి.

ప్రొ. తివారిగారి రాక

బెజవాడ, జూను 7:—

అఖిలభారత రాడికలు డెమొక్రాటిక్ పార్టీ కార్యవర్గ సభ్యులు ప్రొ. బి. పి. తివారిగారి రేపాళ రాత్రి గుంటూరుకు వచ్చిరి. వారికి స్టేషనులో స్వాగత మొసగబడెను. రేపు వారు బహిరంగ సభలో ఉపన్యసింతురు. తిరువాతి తెనాలికి వెళ్లెదరు.

అడవివన్నె జనులను కరిచి గాయపరచెను

వార్ధా, జూన్ 7:—

వార్ధా సమీపమున ఒక అడవివన్నె సుమారు 50 మంది జనులపైబడి వారిని కరిచి గాయపరచినట్లు వార్తలు తెలుస్తున్నవి. వారందరు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నారు.

ఇండియా ప్రధాన న్యాయమూర్తి

న్యూఢిల్లీ, జూను 8:—

ఇండియా ప్రధాన న్యాయమూర్తి సర్ పాట్రిక్ స్పెన్సరుగారివారి భాధ్యత పుచ్చుకొనిరి.

చిలీలో నూతనప్రభుత్వ స్థాపన

సాంటియాగో (చిలీ), జూను 8:—

చిలీలో నూతనప్రభుత్వము స్థాపింపబడెను. ప్రభుత్వార్థం యీ రాత్రి ప్రభుత్వ భవనమున అధ్యక్షుడు రిడెలాస్ సమక్ష ప్రమాణం గైకొనెను.

శ్రీల హిస్టీరియా వ్యాధిని తెల్ల బట్ట, నడుమునొప్పి, ఋతు సంబంధ న్యాయములను తప్పక పోగొట్టి మంచి బలమును కలుగజేయును
ఇథియోపియా ధూరము
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

ఆహారపదార్థముల సరఫరా

నిషేధములను తొలగింపవలెను

సర్ ఏ. ఎచ్. గుజ్నవీ సూచనలు

బొంబయి, జూన్ 7:—

అ. భా. ముస్లిం వాణిజ్య సంఘ ద్వితీయ వార్షికసభలో నుపన్యసించుచు సర్ ఏ. ఎచ్. గుజ్నవీ గారిట్లు చెప్పిరి:—

ఆహారపదార్థముల సరఫరాపై విధింపబడిన అనేక నియమ నిషేధములను తొలగించి స్వేచ్ఛావాణిజ్యమునకు తావొసంగవలెను. ఆహారపదార్థముల యోగమతి సంపూర్ణముగా నిషేధింపవలెను. వ్యవసాయకులు యెక్కువ ఆహారపదార్థములను పండించుటకు ప్రోత్సాహమొసంగవలెను. వారు పండించు వస్తువులకు మంచిధరలు వచ్చునట్లు చేయవలెను. స్టాండర్డు బట్టకుండ బడికను పరిగా అమలుపరచుటకు రాష్ట్రీయ ప్రభుత్వము నీసడ్డను అమ్ముటకు ఏజంట్లు నేర్పరుచుకొంటే సాధనము. నీ వలకు మాత్రమే ఈబట్టను అమ్మవలెను. చేనుగ పరిశ్రమకు బాగుగా ప్రోత్సాహము చేయవలెను.

యుద్ధానంతర ఆర్థిక పునర్నిర్మాణము విషయమై ప్రస్తావించుచు భారతదేశమునకు సంపూర్ణ ఆర్థిక స్వాతంత్ర్యముండవలెనని యు, యెంత సరుకు ఉత్పత్తి చేయవలెనో యెంత వినియోగించుకొనవలెనో, యెంత యోగమతి చేయవలెనో నిర్ణయించుకొను అధికారము భారత దేశమునకుండవలెననియు గుజ్నవీగారు చెప్పిరి. (ఆ. ప్రె.)

ప్రొ. తివారిగారి రాక

బెజవాడ, జూను 7:—

అఖిలభారత రాడికలు డెమొక్రాటిక్ పార్టీ కార్యవర్గ సభ్యులు ప్రొ. బి. పి. తివారిగారి రేపాళ రాత్రి గుంటూరుకు వచ్చిరి. వారికి స్టేషనులో స్వాగత మొసగబడెను. రేపు వారు బహిరంగ సభలో ఉపన్యసింతురు. తిరువాతి తెనాలికి వెళ్లెదరు.

అడవివన్నె జనులను కరిచి గాయపరచెను

వార్ధా, జూన్ 7:—

వార్ధా సమీపమున ఒక అడవివన్నె సుమారు 50 మంది జనులపైబడి వారిని కరిచి గాయపరచినట్లు వార్తలు తెలుస్తున్నవి. వారందరు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నారు.

ఇండియా ప్రధాన న్యాయమూర్తి

న్యూఢిల్లీ, జూను 8:—

ఇండియా ప్రధాన న్యాయమూర్తి సర్ పాట్రిక్ స్పెన్సరుగారివారి భాధ్యత పుచ్చుకొనిరి.

చిలీలో నూతనప్రభుత్వ స్థాపన

సాంటియాగో (చిలీ), జూను 8:—

చిలీలో నూతనప్రభుత్వము స్థాపింపబడెను. ప్రభుత్వార్థం యీ రాత్రి ప్రభుత్వ భవనమున అధ్యక్షుడు రిడెలాస్ సమక్ష ప్రమాణం గైకొనెను.

వేజీలు 840 సంపూర్ణభక్తవిజయము వెల 6-0-0
మన ఆంధ్రులు లెరుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యిందున్నవి. కావునే యిది సంపూర్ణభక్తవిజయము. హిందూదేశమంతయు తిరుగలేనివారును, అనేకభాషలెరుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును ఇది చదివినచో భక్తియొక్క సంపూర్ణత తెలిసికొనగలరు. దేశసరిత్కాగితాలు. శాశ్వతకాలైండు. రు 6/- మంచి పంచి కైలుస్టైలుతో తెలుపువారికి ఖర్చులు భరించి పుస్తకమంపెదము. సరస్వతీ పబ్లిక్ ప్రెస్, రాజమండ్రి.

సాధారణమైన పరీక్షన పద్ధతి.
నూతన శాస్త్రీయ పద్ధతి.
సిరోలిన్ 'రోచ్'
దగ్గు, పడిశమునకు మేలైన ఔషధము
SYROLIN 'ROCHE'
నమూనా: సిరోలిన్ బుడిడియొకటికి రూ॥ 12-0 వెలతో

by smoking
GRIMAULT's CIGARETTES
గ్రిమాల్ట్సు ఉమ్మెత్త, ఇండియన్ సిగరెట్లను కాల్చి ఉబ్బసము పోగొట్టుకొనండి.
SOLE DISTRIBUTORS FOR INDIA: SMITH STANISTREET & CO. LTD.
CALCUTTA - BOMBAY - AMRITSAR - LUCKNOW

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.